తెలంగాణ TELANGANA MUCHATLU
# ముచ్చట్లు
TELTEL/2023/88710
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక
వరంగల్ | సోమవారం-07- జూలై - 2025 | సంపుటి : 3 | సంచిక : 41 | పేజీలు - 8 | వెల : రూ 5 | www.telanganamuchatlu.in





## ఇంగ్లండ్‌పై 336 పరుగుల తేడాతో

# విజయం

- ఆకాశ్‌దీప్ విజృంభణ – మ్యాచ్‌లో 10 వికెట్లతో నాయకుడిగా ఎదుగుదల
- 58 ఏళ్ల తర్వాత ఎడ్జ్‌బాస్టన్‌లో భారత్ చారిత్రాత్మక విజయం
- 608 పరుగుల భారీ లక్ష్య ఛేదనలో ఇంగ్లండ్ 271కే కుప్పకూలింది
- శుభ్‌మన్ గిల్‌కి కెప్టెన్‌గా తొలి విజయం – ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్‌గా ఎంపిక
- వర్షం ఆటకు అంతరాయం – 80 ఓవర్లకే పరిమితమైన ముగింపు రోజు
- ప్రారంభంలోనే రెండు కీలక వికెట్లు తీసిన ఆకాశ్

8లో..

## గ్లోబల్ సౌత్‌కు

# న్యాయం జరగాలి

- బాధిత స్థితిలో గ్లోబల్ సౌత్ దేశాలు.. ద్వంద్వ ప్రమాణాలపై మోదీ ఆవేదన
- బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు రియో డీ జనీరోలో ఘనంగా ప్రారంభం
- వనరుల పంపిణీ, అభివృద్ధిలో గ్లోబల్ సౌత్ దేశాలకు అన్యాయం
- ప్రతినిధిత్వం లేని వ్యవస్థలు.. నెట్‌వర్క్ లేని మొబైల్‌లా అంతర్జాతీయ సంస్థలు
- ఉగ్రవాదంపై ప్రపంచ దేశాల సమిష్టి పోరాటానికి మోదీ పిలుపు
- జైషే ముష్కర దాడిని బ్రిక్స్ వేదికగా మోదీ తీవ్రంగా ఖండన
- పాక్‌కు మర్చిపోలేని గుణపాఠం.. భారత్ సైనిక చర్యపై మోదీ వ్యాఖ్య

**రియో డీ జనీరో:**

ప్రపంచ ఆర్థికవ్యవస్థ పురోగతికి ఎంతగానో తోడ్పాటు అందిస్తున్న దక్షిణార్ధ గోళ దేశాలు (గ్లోబల్ సౌత్) కీలక నిర్ణయాలు, ప్రయోజనాల విషయంలో బాధిత దేశాలుగా మిగిలిపోతున్నాయని ప్రధాని నరేంద్ర మోదీ ఆవేదన వ్యక్తంచేశారు. ఇందుకు బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు వేదికైంది. సదస్సుకు అధ్యక్ష, ఆతిథ్య దేశంగా వ్యవహరిస్తున్న బ్రెజిల్‌లోని రియో డీ జనీరో నగరంలో ఆదివారం బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు ఆరంభమైంది. సదస్సులో భాగంగా ప్లీనరీ సెషన్‌లో తొలుత బ్రెజిల్ అధ్యక్షుడు లూయిజ్ ఇనాసియో లూలా డసిల్వా మాట్లాడాక మోదీ మాట్లాడారు.

మిగతా 4లో..




## ఇందిరమ్మ ఇళ్ల పథకం

# దేశానికి ఆదర్శం

- ఒకే ఏడాదిలో రూ.22 వేల కోట్లు
- 4.5 లక్షల మందికి ఇంటి కల సాకారం
- డబుల్‌బెడ్‌రూం పేరుతో గత పాలకులు ప్రజలను మోసగించారు
- పేదల కోసం ధృడ సంకల్పంతో పనిచేస్తున్న రేవంత్ ప్రభుత్వం
- ప్రతిపక్షాల కుట్రలకు భయపడే ప్రశ్నే లేదు: భట్టి విక్రమార్క స్పష్టం



2లో..



# ఉమ్మడి వరంగల్‌లో కాంగ్రెసు సంక్షోభం

- కొండా సురేఖ, సుష్మితాపటేల్‌లతో సమావేశమైన సీఎం రేవంత్
- పార్టీ అంతర్గత విషయాలను బహిరంగంగా మాట్లాడవద్దని నేతలకు సూచన
- టీపీసీసీ క్రమశిక్షణా కమిటీ భేటీ వాయిదా – జూలై 10న సమావేశం
- రాష్ట్ర విషయాలపై చర్చలకు సీఎం ఢిల్లీ పర్యటన – కేంద్ర మంత్రులను కలిసే అవకాశం

**హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)**

ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ నేతల మధ్య వివాదం పరిష్కారం కోసం సీఎం రేవంత్‌రెడ్డే నేరుగా రంగంలోకి దిగారు. ఆదివారం మంత్రి కొండా సురేఖ, ఆమె కుమార్తె సుష్మితాపటేల్‌లను తన నివాసానికి పిలిపించుకుని మాట్లాడారు. ఉమ్మడి జిల్లాలో బాధ్యత గల నాయకులు అయ్యుండి.. పార్టీ అంతర్గత వేదికలపై మాట్లాడాల్సిన అంశాలను బహిరంగంగా ఎందుకు మాట్లాడుతున్నారని ప్రశ్నించినట్లు తెలిసింది. పార్టీకి బలమైన నాయకుల అవసరమేనని, అయితే ప్రభుత్వానికి ఎమ్మెల్యేలు కూడా ముఖ్యమేనని సీఎం వెల్లడించినట్లు సమాచారం. ఈ వ్యవహారం ఇప్పటికే అధిష్ఠానం వరకు వెళ్లిందని, ఇక మీదట సంయమనం పాటించాలని సూచించినట్లు తెలిసింది.

మిగతా 2లో..

# రైతులను మోసం చేసే ప్రయత్నం బీఆర్ఎస్‌ది

- ఎన్డీఎస్ఏ హెచ్చరికల మధ్య హరీశ్‌రావు నీటి ఎత్తిపోతలపై ఆగ్రహం
- అన్నారం, సుందిళ్ల, మేడిగడ్డలు ప్రమాదకర నిర్మాణాలు.. సీకెంట్ ఫైల్స్ పద్ధతిపై విమర్శ
- 160 టీఎంసీల నీటిని సముద్రంలో వదిలిన గత పాలకుల నిర్వాకం
- రైతుల పట్ల గౌరవం లేని ప్రచారం.. హరీశ్‌రావు గోబెల్స్ తరహా మాటలు



**హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)**

"అన్నారం, సుందిళ్ల, మేడిగడ్డ బ్యారేజీలు ప్రమాదకరంగా ఉన్నాయని నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ (ఎన్డీఎస్ఏ) హెచ్చరించింది. అయినా సరే, కన్నెపల్లి పంప్‌హౌజ్ నుంచి నీటిని ఎత్తిపోయాలని బీఆర్ఎస్ నేత హరీశ్ రావు పదే పదే మాట్లాడుతున్నారు. దీని వెనుక ప్రజలను తప్పుదోవ పట్టించే కుట్ర తప్ప రైతులకు మేలు చేసే ఉద్దేశం లేదు. కుంగే బ్యారేజీలకు నీళ్లు ఎత్తిపోయాలా?" అని నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి ప్రశ్నించారు. ఈ మేరకు ఆదివారం ఆయన ఓ ప్రకటన విడుదల చేశారు. కాంగ్రెస్ పాలనలో రైతులు బాగుంటే ఓర్వలేకపోతున్నారని మండిపడ్డారు. గతంలో మేడిగడ్డ బ్యారేజీ నుంచి అన్నారం, సుందిళ్ల, అక్కణ్నుంచి ఎల్లంపల్లికి లిఫ్ట్ చేసిన 160 టీఎంసీలలో దాదాపు 57 టీఎంసీల నీళ్లు మళ్లీ గేట్లు ఎత్తి సముద్రానికి పంపించి ప్రజాధనాన్ని గోదాట్లో పోసిన విషయం మరిచిపోయారా..? అని ప్రశ్నించారు. సీకెంట్ ఫైల్స్ టెక్నాలజీతో మేడిగడ్డ నిర్మాణం చేపట్టిన విషయాన్ని ఎన్డీఎస్ఏ తప్పుబట్టిందని తెలిపారు. మేడిగడ్డ మాదిరిగానే అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను అదే సీకెంట్ ఫైల్స్ ఫౌండేషన్ టెక్నాలజీతో నిర్మించటంతో ప్రమాదకరంగా మారాయని పేర్కొన్నారు.

మిగతా 2లో..

# కన్నెపల్లి మోటర్లు ఆన్ చేయకపోతే రైతులతో కదలిక

- ఉత్తర తెలంగాణలో వర్షా భావం – 15 జిల్లాలకు నీరందించే అవకాశాన్ని చేజార్చుతున్న కాంగ్రెస్
- కృష్ణా నదిలో వరద ప్రవాహం కొనసాగినా కల్వకుర్తి మోటర్లు ఆన్ చేయని నిర్లక్ష్య ప్రభుత్వం
- కన్నెపల్లి మోటర్లు ఆన్ చేయకపోతే లక్షలాది రైతులతో ఉద్యమం ప్రారంభిస్తాం: హరీశ్‌రావు హెచ్చరిక



**హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)**

ఉత్తర తెలంగాణలో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని, కాళేశ్వరం పంపులను ఆన్ చేస్తే 15 జిల్లాలకు నీళ్లందుతాయని, అయినా కాంగ్రెస్ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు ఉన్నదని మాజీ మంత్రి హరీశ్‌రావు మండిపడ్డారు. మరోవైపు కృష్ణాలో గడచిన 36 రోజులుగా వరద కొనసాగుతున్నా ఇప్పటికీ కల్వకుర్తి మోటర్లను ఆన్ చేయలేదని, నిరుడు కూడా ఇట్లనే నీళ్లను ఏపీకి వదిలిపెట్టి మహబూబ్‌నగర్‌లో క్రాప్ హాలిడే ప్రకటించారని ఆగ్రహం వ్యక్తంచేశారు. కండ్ల ముందు నీళ్లున్నా రేవంత్ సర్కారు పట్టించుకోవడం లేదని వాపోయారు. 'వారందాకా చూస్తం. కన్నెపల్లి పంప్‌హౌస్ మోటర్లు ఆన్ చేసి నీళ్లు ఎత్తిపోస్తే సరి.. లేదంటే కేసీఆర్ నాయకత్వంలో లక్షలాది మంది రైతులతో కన్నెపల్లికి కదులుతాం..మోటర్లు ఆన్‌చేస్తం' అని అల్టిమేటం జారీ చేశారు. ఆదివారం హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో శాసన మండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, మాజీ మంత్రులు వేముల ప్రశాంత్‌రెడ్డి, సత్యవతి రాథోడ్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్, మాజీ ఎమ్మెల్యేలు గొంగిడి సునీత, పెద్ది సుదర్శన్‌రెడ్డి, పద్మా దేవేందర్‌రెడ్డి, రాష్ట్ర కార్పొరేషన్ మాజీ చైర్మన్ దేవీప్రసాద్‌తో కలిసి ప్రత్యేకంగా మీడియా సమావేశం నిర్వహించారు.

మిగతా 2లో..

# జీపీవో నియామకానికి మరో అవకాశం

- జీపీవో పరీక్షకు హాజరుకాలేకపోయిన వీఆర్వోలు, వీఆర్ఏలకు మరో అవకాశం
- పరీక్షలో ఇప్పటికే 3,454 మంది అర్హులుగా ఎంపిక
- త్వరలో అధికారిక ప్రకటన జారీ చేస్తామని మంత్రి వెల్లడి
- పోటాపోటీగా వినతులు.. రెవెన్యూ సంఘాల నేతల నుంచి పలు అభ్యర్థనలు

**హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)**

గ్రామ పాలనాధికారుల (జీపీవో) నియామకం కోసం పూర్వ వీఆర్వోలు, వీఆర్ఏలకు మరోసారి అవకాశం కల్పిస్తామని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి వెల్లడించారు. శనివారం సచివాలయంలో ఆయన రెవెన్యూ శాఖ కార్యదర్శి డి.ఎస్. లోకేశ్‌కుమార్‌తో కలసి రెవెన్యూ ఉద్యోగ సంఘాలతో సమావేశమయ్యారు. ఇందులో జీపీవోల నియామకంపై సుదీర్ఘంగా చర్చించారు.

మిగతా 2లో..



# ఎరువుల కొరతపై కేటీఆర్ ఫైర్

### రైతు భరోసా, రుణమాఫీ హామీలు ఎగ్గొట్టి ఎరువుల కరువు తేచిన ప్రభుత్వం

### యూరియా ధర రూ.325కి ఎగబాకిన పరిస్థితిపై విచారణకు డిమాండ్

**హైదరాబాద్, (తెలంగాణ ముచ్చట్లు)**

కాంగ్రెస్ పాలనలో రైతులకు కష్టాలు తప్పడం లేదని.. రైతు భరోసా, రైతు రుణమాఫీ హామీలు ఎగ్గొట్టడమే కాకుండా ఇప్పుడు ఎరువులకు కూడా తీవ్రమైన కరువు ఏర్పడిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. అప్పుతెచ్చి వ్యవసాయం చేద్దామన్నా.. కనీసం ఒక ఎరువుల బస్తా ఇవ్వలేని స్థితిలో ప్రభుత్వం ఉందని ఆదివారం ఎక్స్ వేదికగా ఆయన పేర్కొన్నారు.

మిగతా 2లో..



తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్ తెలుగు దిన పత్రిక

# రైతులను మోసం చేసే ప్రయత్నం బీఆర్ఎస్‌ది

(మొదటి పేజీ తరువాయి)

ఎన్డీఎస్ ఏ సలహాలు, సూచనల మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ప్రాజెక్టులపై తగిన నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. గోబెల్స్‌కు మించి ప్రచారం చేయటం హరీశ్ రావుకు అలవాటైపోయిందని, ఇప్పటికైనా అబద్ధాలు మాట్లాడడం మానుకోవాలన్నారు. గత ఏడాది వానాకాలంతో పాటు ఇటీవలి యాసంగిలో దేశ చరిత్రలోనే ఎన్నడూ లేని విధంగా తెలంగాణ రైతులు రికార్డు స్థాయిలో వరి పంట సాగు చేశారని చెప్పారు. గత వానాకాలంలో 66.7 లక్షల ఎకరాల్లో వరి పంట సాగు చేసి 153.5 లక్షల మెట్రి క్ టన్నుల ధాన్యం పండించారని, యాసంగిలో 60 లక్షల ఎకరాల్లో వరి సాగు చేస్తే.. 130 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి సాధించిన ఘనత తెలంగాణ రైతులదని పేర్కొన్నారు. దేశ చరిత్రలోనే ఒకే ఏడాదిలో 283 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సాధించిన రికార్డు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో సాధ్యమైందన్నారు. ప్రతి ఏడాది జూలై చివరిలో లేదా ఆగస్టు ఒకటో తేదీన కల్వకుర్తి పంపులను ప్రారంభించి వానాకాలం పంటలకు నీళ్లు అందిస్తారని, ఈసారీ అదే విధానం అమలవుతుందని ఆయన వెల్లడించారు.



# జీపీవో నియామకానికి మరో అవకాశం

(మొదటి పేజీ తరువాయి)



జీపీవోల నియామకాల కోసం నిర్వహించిన పరీక్షలో 3,454 మంది అర్హులుగా ఎంపికయ్యారని అధికారులు వివరించగా, అనివార్య కారణాలతో కొందరు వీఆర్వోలు, వీఆర్ఏలుగా పనిచేసిన వారు ఆ పరీక్షకు హాజరు కాలేదని, వారికి మరోమారు అవకాశం ఇవ్వాలని రెవెన్యూ సంఘాల నేతలు కోరారు. ఇందుకు మంత్రి పొంగులేటి సానుకూలంగా స్పందించారు. త్వరలోనే దీనికి సంబంధించిన అధికారిక ప్రకటన విడుదల చేస్తామని చెప్పారు.

**పోటాపోటీగా వినతులు**

కాగా, మంత్రి పొంగులేటితో సమావేశమయ్యేందుకు వచ్చిన రెవెన్యూ ఉద్యోగ సంఘాల నేతలు పోటాపోటీగా వినతిపత్రాలు సమర్పించారు. తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ వి.లచ్చిరెడ్డి సారథ్యంలోని రెవెన్యూ ఉద్యోగ సంఘాల నాయకుల బృందం, తెలంగాణ రెవెన్యూ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలోని మరో బృందం పలు అంశాల పరిష్కారం కోరుతూ మంత్రికి విజ్ఞప్తి చేశాయి.

మంత్రి పొంగులేటితో సమావేశమైన వారిలో ట్రెసా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వంగ రవీందర్‌రెడ్డి, కె.గౌతమ్‌కుమార్, తెలంగాణ డిప్యూటీ కలెక్టర్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె.రామకృష్ణ, వివిధ రెవెన్యూ ఉద్యోగ సంఘాల నేతలు బాణాల రాంరెడ్డి, వి.భిక్షం, పి.రాజ్‌కుమార్, నిరంజన్, రమణారెడ్డి, రామకృష్ణారెడ్డి, ఆర్.రాంబాబు, కృష్ణచైతన్య, గరికపాటి ఉపేందర్‌రావు, లక్ష్మీనర్సింహ ఉన్నారు

# కన్నెపల్లి మోటర్లు ఆన్ చేయకపోతే రైతులతో కదలిక

**బీఆర్ఎస్‌పై బురదజల్లడంపైనే ధ్యాస**

**ఎగువన కర్ణాటక,**

మహారాష్ట్రలో మంచి వర్షాలు పడుతున్నాయని, తెలంగాణ రాష్ట్రం లో మాత్రం దుర్భిక్ష పరిస్థితులు నెలకొనడం దురదృష్టకరమని హరీశ్‌రావు వాపోయారు. సగటు కంటే తక్కువ వర్షపాతం నమోదవడంతో విత్తనాలు వేసినా మొలకెత్తే పరిస్థితి లేదని, చాలాచోట్ల నారుమడులు పోయాలా? వద్దా? అని రైతులు వెనుకా ముందు ఆలోచిస్తున్నారని వివరించారు. వర్షాభావ పరిస్థితులు ఇలాగే కొనసాగితే రోజురోజుకూ భూగర్భజలాలు అడుగంటి సాగునీటికే కాకుండా తాగు నీటికీ కటకట నెలకొనే ప్రమాదం ఉన్నదని ఆందోళన వ్యక్తంచేశారు. కానీ ఎగువ రాష్ట్రాల్లో మంచి వర్షాలు కురవడంతో కృష్ణా, గోదావరి నదులకు జూలై, ఆగస్టులో రావాల్సిన వరదలు మే నుంచే మొదలయ్యాయని, మోటర్లను ఆన్ చేసి నీటిని ఒడిసిపట్టి రిజర్వాయర్లు, చెరువులు, చెక్‌డ్యామ్‌లను నింపుకోవచ్చని, మొదటి పంట సకాలంలో వేసుకోవడంతోపాటు, రెండు పంటలకు నీరందించే అవకాశమున్నదని తెలిపారు. కానీ కాంగ్రెస్ సర్కారు ఉద్దేశపూర్వకంగానే నేరపూరిత నిర్లక్ష్యం వహిస్తున్నదని ఆగ్రహం వ్యక్తంచేశారు. జూరాలకు నెల రోజుల నుంచి వరద వస్తున్నా మోటర్లను ఆన్‌చేయలేదని, రిజర్వాయర్లను నింపుకొనే సోయి సర్కారులో కరువైందని, కండ్ల ముందు నీళ్లు పోతున్నా గుడ్లప్పగించి చూస్తున్నదని నిప్పులు చెరిగారు.



**కన్నెపల్లికి కదిలొస్తాం.. మోటర్లు ఆన్‌చేస్తాం**

కాళేశ్వరంలో మేడిగడ్డ ఒక భాగమని, ఆ బరాజ్‌లోని 80 పిల్లర్లలో రెండు పిల్లర్లు కుంగితే అనవసర రాద్ధాంతం చేస్తూ మొత్తం ప్రాజెక్టును పడావు పెట్టడం దుర్మార్గమని హరీశ్ ధ్వజమెత్తారు. మేడిగడ్డ దగ్గర ఈ నిమిషానికి 73,600 క్యూసెక్కుల వరద కొనసాగుతున్నదని వెల్లడించారు. కన్నెపల్లి పంప్‌హౌస్ మినిమం డ్రా డౌన్ లెవల్ 93.5 మీటర్లని, ప్రస్తుతం 96 మీటర్ల ఎత్తులో నీళ్లు పోతున్నాయని, బరాజ్ గేట్లు తెరిచి ఉన్నా కన్నెపల్లి పంప్‌హౌస్ మోటర్లు ఆన్‌చేసి రోజుకు 2 టీఎంసీల నీటిని ఎత్తిపోయవచ్చని వెల్లడించారు. ఇది ఇంజినీర్లు చెప్తున్నదేనని వివరించారు. అన్నారం, సుందిళ్ల బరాజ్‌లు ఫర్‌ఫెక్ట్‌గా ఉన్నట్టు మండలిలో కోదండరాం అడిగిన ప్రశ్నకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి సమాధానం చెప్పారని గుర్తుచేశారు. మోటర్లను ఆన్‌చేస్తే రంగనాయక్‌సాగర్, మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్, బస్వాపూర్‌లో ఇలా రెడీగా ఉన్న రిజర్వాయర్లను నింపుకోవచ్చని తెలిపారు.

కట్టిన ఇల్లు.. పెట్టిన పొయ్యి మాదిరిగా అంతా సిద్ధంగా ఉన్నదని, బటన్ నొక్కితే చాలు ఎస్సారెస్పీ కింద 18 లక్షలు, మిడ్ మానేరు కింద లక్ష ఎకరాలు, కాళేశ్వరం కింద 2 లక్షల ఎకరాల ఆయకట్టుకు మొత్తంగా 15 జిల్లాల్లోని 21 లక్షల ఎకరాల్లో రెండు పంటలు పండించుకొనే అవకాశం ఉన్నదని హరీశ్ వెల్లడించారు. ఎస్సారెస్పీ స్టేజ్ 2 కింద నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నియోజకవర్గం కోదాడ, సూర్యాపేట, తుంగతుర్తితో పాటు ఉమ్మడి వరంగల్, కరీంనగర్, నిజామాబాద్, మెదక్ జిల్లాలకు నీరందించే అవకాశం ఉన్నదని, హైదరాబాద్ దాహార్తిని కూడా తీర్చవచ్చని స్పష్టం చేశారు. కానీ బీఆర్ఎస్‌పై కక్షతో కాంగ్రెస్ సర్కారు కాళేశ్వరం మోటర్లను ఆన్ చేయకుండా రైతుల పొలాలను ఎండబెడుతున్నదని ధ్వజమెత్తారు. సర్కారు నిర్వాకంతో రైతులు అరిగోసపడాల్సి వస్తున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. 'ఇప్పటికైనా వెంటనే కాళేశ్వరం మోటర్లు ఆన్ చేసి నీటిని ఎత్తిపోసి మొదటి పంటకు నీరందించాలి. అప్పటివరకు ఈ ప్రభుత్వాన్ని ఎట్టిపరిస్థితుల్లో వదిలిపెట్టబోం. లక్షలాది మందితో కదిలి వచ్చి మోటర్లు ఆన్‌చేస్తం. నీరందించి చూపుతం..ప్రజాబలం అంటే ఏమిటో చూపిస్తం' అని హరీశ్ హెచ్చరించారు.

**పాలమూరు బిడ్డనంటూనే పొట్టగొడుతున్నరు**

గోదావరి జలాల్లో మాత్రమే కాకుండా కృష్ణా నీటిని సైతం రేవంత్ సర్కారు పూర్తిగా వినియోగించుకోవడం లేదని హరీశ్ నిప్పులు చెరిగారు. పాలమురు బిడ్డనని పదేపదే చెప్పున్న సీఎం రేవంత్‌రెడ్డి.. ఆ జిల్లా రైతులకు నీళ్లివ్వకుండా కడుపు కొడుతున్నారని విమర్శించారు. మహబూబ్‌నగర్ జిల్లాలో బీమా ప్రాజెక్టుకు జూరాల నుంచి నీటిని ఎత్తిపోసుకునే అవకాశం ఉన్నా ఎందుకు పట్టించుకోవడం లేదని ప్రశ్నించారు. మే 28న జూరాలకు వరద వచ్చిందని, బీఆర్ఎస్ స్థానిక నాయకులు ప్రశ్నిస్తే జూన్ 12న ఒక మోటరు, జూన్ 25న ఒక మోటర్‌ను ప్రారంభించారని గుర్తుచేశారు. గతంలో జూరాలకు రేపు నీళ్లు వస్తాయంటే ఈ రోజే నీళ్లను తీసుకునేందుకు సిద్ధంగా ఉండే వాళ్లమని గుర్తుచేశారు. బీమాలో 20 రోజులు ఆలస్యంగా, కోయిల్‌సాగర్‌లో కూడా 15 రోజులు ఆలస్యంగా మోటర్లు ప్రారంభించారని మండిపడ్డారు. జూరాల లెఫ్ట్ మెయిన్ కెనాల్‌కి గ్రావిటీ ద్వారా నీళ్లు పారుతాయని, కానీ వాటిని కూడా తీసుకోవడంలో రేవంత్‌రెడ్డి సర్కారు విఫలమైందని విమర్శించారు. అదేవిధంగా శ్రీశైలానికి వరద మే 30న ప్రారంభమైందని, జూలై 6 నాటికి 36 రోజులైనా ఇప్పటివరకు కల్వకుర్తి ప్రాజెక్టు మోటర్లు ఆన్ చేయలేదని మండిపడ్డారు. నాటి తెలుగుదేశం, కాంగ్రెస్ ప్రభుత్వాలు కల్వకుర్తి ప్రాజెక్టును పట్టించుకోకపోతే కేసీఆర్ వచ్చిన వెంటనే దాన్ని పూర్తి చేసి మూడు లక్షల ఎకరాలకు నీళ్లిచ్చారని గుర్తుచేశారు. చంద్రబాబుకు పోయినసారిలాగా మళ్లీ కృష్ణలో నీళ్లను వదిలేస్తారా? అని ప్రశ్నించారు.

తెలంగాణ ఏర్పడ్డాక కృష్ణాలో అతి తకువగా అంటే 28 శాతం నీటి వాటానే వాడుకున్నది ఘనత వహించిన రేవంత్‌రెడ్డి ప్రభుత్వమేనని మండిపడ్డారు. చంద్రబాబు కోసం 65 టీఎంసీలను రేవంత్‌రెడ్డి ధారాదత్తం చేశారని విమర్శించారు. ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యం వల్ల పాలమూరులో క్రాప్ హాలిడే ప్రకటించి 65 టీఎంసీలను ఆంధ్రప్రదేశ్‌కు వదిలి రేవంత్‌రెడ్డి గురుదక్షిణ చెల్లించుకున్నారని మండిపడ్డారు. 'కృష్ణా నీళ్లను ఆంధ్రాకు వదిలిపెట్టడమే ఈ ప్రభుత్వ లక్ష్యమా? చంద్రబాబుతో మీకున్న చీకటి ఒప్పందం ఏమిటి రేవంత్‌రెడ్డీ?' అని నిలదీశారు. మహబూబ్‌నగర్ జిల్లాలో క్రాప్ హాలిడే ప్రకటించి ఆంధ్రలో మూడో పంటకు నీళ్లు వదిలారని, ఈసారి కూడా ఆంధ్రాకు నీళ్లొదిలే ప్రయత్నం చేస్తున్నారని మండిప్డడారు. రైతులకు ప్రభుత్వం ఇంత అన్యాయం చేస్తున్నా పాలమూరు జిల్లా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ఏం చేస్తున్నారో అర్థం కావడం లేదని ఆక్షేపించారు. వస్తున్న వరదను మళ్లించి రిజర్వాయర్లు, చెరువులు నింపి రైతులకు నీరిచ్చే అవకాశం ఉన్నదని, తద్వారా 3లక్షల పదివేల ఎకరాల్లో పంట పండుతుందని, ఆ తెలివి ఈ ప్రభుత్వానికి లేదా? అని నిప్పులు చెరిగారు. కేసీఆర్ 10 లక్షల ఎకరాల మాగాణిగా పాలమూరు జిల్లాను మార్చారని, కల్వకుర్తి, నెట్టెంపాడు, బీమా, కోయిల్‌సాగర్, జూరాలను మోడ్రలైజేషన్ చేసి సాగునీరు అందించారని, పాలమూరు ప్రాజెక్టును సిద్ధం చేసి పెట్టారని చెప్పారు. తుదిదశ పనులను పూర్తిచేసి నీళ్లిచ్చే తెలివి కాంగ్రెస్ సర్కారుకు లేదని విమర్శించారు. వెంటనే కల్వకుర్తి మోటర్లు అన్ చేయకపోతే మహబూబ్‌నగర్ బీఆర్ఎస్ నాయకులు, రైతులను తీసుకొని వెళ్లి మోటర్లు ప్రారంభిస్తారని చెప్పారు. 'రైతులతో ప్రజా ఉద్యమానికి బయలుదేరుమంటారా? మోటర్లను మీరు ప్రారంభిస్తారా?' అని హెచ్చరించారు.



# ఉమ్మడి వరంగల్‌లో కాంగ్రెసు సంక్షోభం

(మొదటి పేజీ తరువాయి)

కాగా.. కొండా మురళి వ్యాఖ్యలతో ఉమ్మడి వరంగల్ జిల్లాలో చోటు చేసుకున్న వివాదంపై టీపీసీసీ క్రమశిక్షణా చర్యల కమిటీ సోమవారం గాంధీభవన్‌లో భేటీ కావాల్సి ఉంది. అయితే ఆ సమావేశం వాయిదా పడినట్లు కమిటీ చైర్మన్ మల్లు రవి ప్రకటించారు. వరంగల్ కార్పొరేషన్ సమావేశంలో పార్టీ ఎమ్మెల్యేలు పాల్గొనాల్సి ఉన్నందున భేటీని ఈ నెల 10వ తేదీకి వాయిదా వేసినట్లు ఓ ప్రకటనలో ఆయన వెల్లడించారు.

**నేడు ఢిల్లీకి సీఎం రేవంత్**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి రెండు రోజుల పర్యటన నిమిత్తం సోమవారం ఢిల్లీకి బయలుదేరి వెళ్లనున్నారు. ఉదయం 9 గంటలకు వ్యవసాయ యూనివర్సిటీ ఆవరణలో జరిగే వనమహోత్సవం కార్యక్రమాన్ని ప్రారంభించనున్న సీఎం.. అనంతరం అక్కడి నుంచి నేరుగా శంషాబాద్ విమానాశ్రయానికి చేరుకుంటారు. ఉదయం 10.30 గంటలకు విమానంలో ఢిల్లీకి బయలుదేరి వెళ్తారు. ఈ పర్యటనలో రాష్ట్రానికి సంబంధించిన అంశాలపై కేంద్రమంత్రులను ఆయన కలిసే అవకాశం ఉంది. అలాగే అధిష్ఠానం పెద్దలనూ కలిసే ఆస్కారముంది. ఇటు హైదరాబాద్‌లో ఓ కార్యక్రమానికి హాజరైన సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ విక్రమ్‌నాథ్‌ను సీఎం రేవంత్ మర్యాదపూర్వకంగా కలిశారు. శాలువాతో ఆయన్ను సత్కరించి, వెండి నంది జ్ఞాపికను బహూకరించారు. మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్‌రామ్ వర్ధంతి సందర్భంగా సీఎం రేవంత్ ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. దళితుల అభ్యున్నతి, వారి హక్కుల కోసం జగ్జీవన్‌రామ్ ఎంతో కృషి చేశారని.. దేశానికి ఎనలేని సేవలందించారని ఈ సందర్భంగా కొనియాడారు. జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో జరిగిన కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్‌కుమార్, ఖైరతాబాద్ డీసీసీ అధ్యక్షుడు రోహిన్‌రెడ్డి పాల్గొన్నారు.



# ఇందిరమ్మ ఇళ్ల పథకం దేశానికి ఆదర్శం

(మొదటి పేజీ తరువాయి)

ప్రజాప్రభుత్వం అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం దేశానికే ఆదర్శంగా నిలుస్తోందని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఒక్క ఏడాదిలోనే ఈ పథకానికి రూ.22 వేల కోట్లు ఖర్చు చేసి 4.5 లక్షల మంది పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు కృషి చేస్తున్నామని చెప్పారు. ఖమ్మం జిల్లా మధిరలో ఆదివారం మధిర, బోనకల్, ఎర్రుపాలెం మండలాలకు చెందిన ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాలు అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత పదేళ్లు అధికారంలో ఉన్న వారు 'డబుల్‌బెడ్ రూం' పేరుతో ప్రజలను మోసం చేశారని ఆరోపించారు.

ప్రజా ప్రభుత్వంలో పేదవాడి సొంత ఇంటి కల నెరవేర్చేందుకు సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రిగా తాను, సహచర మంత్రులమంతా ధృడసంకల్పంతో పనిచేస్తున్నామని తెలిపారు. రానున్న మూడున్నరేళ్లలో మరిన్ని అద్భుతమైన పథకాలు తీసుకువస్తామని చెప్పారు. తాము రోజుకు 18 గంటలు కష్టపడి పనిచేస్తూ గత పాలకులు చేసిన అప్పులు చెల్లిస్తూనే సంక్షేమాన్ని, అభివృద్ధిని ముందుకు తీసుకెళుతున్నామన్నారు. ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలతో తమకు పుట్టగతులు ఉండవని ప్రతిపక్షాలు అందోళన చెంది కుట్రలు, కుతంత్రాలు చేస్తున్నాయని ఆరోపించారు. ఎవరెన్ని కుట్రలు చేసినా తాము ప్రజల కోసం నిటారుగా నిలబడతామని ఆయన పేర్కొన్నారు.

# ఎరువుల కొరతపై కేటీఆర్ ఫైర్

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రవ్యాప్తంగా 1.94 లక్షల మెట్రిక్ టన్నుల ఎరువుల లోటు ఎందుకు ఉందో ప్రభుత్వం సమాధానం చెప్పాలన్నారు. రూ.266కు అందుబాటులో ఉండాల్సిన యూరియా బస్తా ధర ఇప్పుడు రూ.325కు చేరిందని, ఇందుకు కారణం ఏమిటని నిలదీశారు. కృత్రిమ కొరత సృష్టించి.. ఆఖరికి ఎరువులను కూడా బుక్కేస్తున్న మేతన్నలు ఎవరో తేల్చేందుకు తక్షణం విచారణ జరిపించాలని కేటీఆర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.







# ఘనంగా జగ్జీవన్ రామ్ వర్ధంతి కార్యక్రమం

**ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు:**

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ వర్ధంతి సందర్భంగా ధర్మసాగర్ మండల కేంద్రంలోని ఎస్సీ కమ్యూనిటీ హాల్ సమీపంలో ఆయన విగ్రహానికి వివిధ రాజకీయ పార్టీలు, ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులు అర్పించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి, నిమిషం మౌనంగా నిలిచి గౌరవం తెలియజేశారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి గంగారపు శ్రీనివాస్ మాదిగ మాట్లాడుతూ, "జగ్జీవన్ రామ్ గారు చిన్నతనం నుంచే కుల వివక్షతను ఎదుర్కొన్నారు. విద్యార్థిదశ నుంచే ఆయనలోని నాయకత్వ లక్షణాలు వెలుగెత్తాయి. అనేక మంత్రిత్వ పదవులు నిర్వర్తించిన ఆయన, భారత రాజకీయాల్లో మచ్చలేని నాయకుడిగా గుర్తింపు పొందారు. ఉప ప్రధాని పదవిని కూడా అధిరోహించారు. అయితే దేశ ప్రధానమంత్రి పదవికి అన్ని అర్హతలు కలిగినప్పటికీ, ఎస్సీ సామాజిక వర్గానికి చెందినవాడన్న కారణంతో ఆ స్థానం వరించలేదు," అని ఆవేదన వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల నాయకులు బొడ్డుప్రణయ్ కుమార్ మాదిగ, బొడ్డు కుమార్ (కాంగ్రెస్), నిమ్మ సుదర్శన్ రెడ్డి (బీజేపీ), కూనూరు రాజు (మాజీ సర్పంచ్), మాచర్ల రవి (కాంగ్రెస్ జిల్లా నాయకులు), కొలిపాక రమేష్ (మాజీ సర్పంచ్), పుట్ట ప్రణయ్, నక్క సుమన్, బొడ్డు కిరణ్, కొట్టె భాస్కర్, నక్క పవన్, మాచెర్ల శ్రీను తదితరులు పాల్గొన్నారు.





# రేవంత్ రెడ్డి నీ వల్ల ఏ వర్గం సంతోషంగా లేదు

- **లింగాల ఘనపూర్‌లో మాజీ ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య వ్యాఖ్యలు**

**లింగాల ఘనపూర్,తెలంగాణ ముచ్చట్లు:**

మండల కేంద్రంలో జరిగిన ప్రెస్‌మీట్‌లో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి తాటికొండ రాజయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు గుప్పించారు.

"రేవంత్ రెడ్డి నీ వల్ల ఏ వర్గం సంతోషంగా లేదు. రైతులకు భరోసా రెండుసార్లు ఇవ్వకుండా మోసం చేశావు. మహిళలకు నెలకు 2500 రూపాయలు ఇస్తానని చెప్పి నోరెత్తలేదు. యువతకు ఉద్యోగాల వాగ్దానాలు చేసి మోసం చేశావు. వృద్ధులకు పెన్షన్ పెంచుతానన్న మాట నిలబెట్టుకోలేదు. ఇలాంటి ప్రభుత్వానికి ఎవరు ఓటు వేయాలి?" అని ఆయన ప్రశ్నించారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో ఓట్లు అడిగే అర్హత బీఆర్ఎస్‌కు మాత్రమే ఉందని వ్యాఖ్యానించిన ఆయన, గత పది సంవత్సరాల పాలనలో రాజకీయాలకతీతంగా అన్ని గ్రామాల అభివృద్ధికి కృషిచేశామని తెలిపారు. రైతు సంబరాల పేరుతో రైతు రాజ్యాన్ని బీఆర్ఎస్ తీసుకువచ్చిందని గుర్తుచేశారు.

రేవంత్ రెడ్డి సవాల్ చేసిన బహిరంగ చర్చకు బీఆర్ఎస్ నేత కేటీఆర్ సమాధానంగా 72 గంటల గడువు ఇచ్చిన వెంటనే రేవంత్ ఢిల్లీకి వెళ్లిపోయాడని విమర్శించారు.

స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని కొత్తపల్లిలో కాంగ్రెస్ నేతలు రేషన్ కార్డులకు రూ.3000, ఇందిరమ్మ ఇళ్లకు రూ.1,00,000 లు తీసుకుని అసలైన లబ్ధిదారుల పేర్లు మార్చారని ఆరోపించారు. అభివృద్ధి కోసం కాంగ్రెస్‌లోకి వెళ్లినట్టు చెప్పే కడియం శ్రీహరి వచ్చిన తరువాత నియోజకవర్గంలో ఎటువంటి అభివృద్ధి జరగలేదని వ్యాఖ్యానించారు.

ప్రజల్లో కాంగ్రెస్‌పై తీవ్ర వ్యతిరేకత నెలకొందని, బీఆర్ఎస్ కార్యకర్తలు ప్రజల మధ్య ఉండి వారి సమస్యలు తెలుసుకుంటూ పనిచేయాలని, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో లింగాల ఘనపూర్ మండలంలో బీఆర్ఎస్ జెండా ఎగురేయాలని పిలుపునిచ్చారు.

# సిఐ ప్రభాకర్ రెడ్డికి గ్రామస్థుల సన్మానం

**ధర్మసాగర్,తెలంగాణ ముచ్చట్లు:**

పోలీసు శాఖలో వివిధ విభాగాల్లో అత్యుత్తమ సేవలందించిన ధర్మసాగర్ గ్రామానికి చెందిన నోముల ప్రభాకర్ రెడ్డికు ఘనంగా సన్మానం జరిగింది. ప్రస్తుతం వరంగల్ సీఐడీ విభాగంలో సీఐగా విధులు నిర్వహిస్తున్న ఆయనకు 2025 సంవత్సరానికి కేంద్ర ప్రభుత్వం అతి ఉత్కృష్ట సేవ పతకాన్ని ప్రకటించింది.

ఇంతకుముందు 1989లో పోలీసు సేవ పతకం, 2000లో ఉత్తమ పోలీసు సేవ పతకం, 2005లో ఇండియన్ పోలీస్ మెడల్‌తో పాటు ఇప్పటివరకు 100కు పైగా అవార్డులు, రివార్డులు, ప్రశంసాపత్రాలు అందుకున్నారు. ఆయన సేవలను గుర్తించిన ధర్మసాగర్ గ్రామస్థులు ప్రత్యేక సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.



ఈ సందర్భంగా కొట్టె ఎల్లయ్య ఆధ్వర్యంలో గ్రామ ప్రజల సమక్షంలో శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో



నిమ్మ సుదర్శన్ రెడ్డి, కూనూరు రాజు, లాయర్ రావుల వేణు మహేందర్ రెడ్డి, పాక మల్లయ్య (రిటైర్డ్ ఆర్టీసీ ఉద్యోగి), గంగారపు శ్రీనివాస్, బొడ్డు భరత్, కొలిపాక మల్లికార్జున్, గుర్రపు రవీందర్ (శ్రీరామ క్లాత్ స్టోర్స్), ఏనుట్ల సాంబరాజు, రాజేందర్ (రిటైర్డ్ ఉపాధ్యాయుడు), కొట్టె రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# వీరభద్రాచారికి వైద్య పండిత" బిరుదు ప్రధానం

- **పారంపర్య వైద్య లో ఘనత సాధించిన ఖమ్మం వాసి రామడుగు వీరభద్రాచారి**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**






ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ పారంపర్య ఆయుర్వేద వైద్యులు రామడుగు వీరభద్రాచారి కి "వైద్య పండిత" బిరుదు లభించింది. తెలంగాణా పారంపర్య వైద్య మహా సంఘం ప్రథమ వార్షికోత్సవం, నిరంతర పారంపర్య ఆయుర్వేద వైద్య విజ్ఞాన సదస్సు జూలై 4,5,6 తేదీలలోయాదగిరి గుట్టలోని అఖిల భారత పద్మ శాలి అన్న సత్రంలో సంఘం అధ్యక్షులు దొంత యాత్రి మహర్షి అధ్యక్షతన జరిగాయి. ఈ సందర్భంగా ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ పారంపర్య ఆయుర్వేద వైద్యులు,జాతీయ పారంపర్య వైద్య మహా సంఘం కార్యవర్గ సభ్యులు తెలంగాణా పారంపర్య వైద్య మహా సంఘం గౌరవ సలహాదారు వైద్య రామడుగు వీరభద్రాచారి గత 45 సంవత్సరాలనుండి పారంపర్య ఆయుర్వేద వైద్యునిగా అనుభవం సంపాదించుకుని వివిధ రకాల దీర్ఘకాలిక వ్యాధులతో బాధ పడుతున్న రోగులకు వైద్య సేవలందిస్తున్నందుకు గాను గౌరవ పురస్కారం "వైద్య పండిత" బిరుదును పారంపర్య వైద్యమహా సంఘం తెలంగాణా అధ్యక్షులు దొంత యాత్రి మహా రుషి, ఆంధ్రప్రదేశ్ పారంపర్య వైద్య మహా సంఘం,గౌరవాధ్యక్షులు చంద్రశేఖర రాజు ,ప్రముఖ పారంపర్య వైద్యులు జాతీయ పారంపర్య వైద్య మహా సంఘం ఉపాధ్యక్షులు ఎండి.జమాల్ ఖాన్ చేతుల మీదుగా ఆదివారం అందుకున్నారు. వీరభద్రాచారి ఇప్పటికే రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ, జాతీయస్థాయిలోను అనేక పురస్కారాలను అందుకున్న విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో

ఆంధ్రప్రదేశ్ పారంపర్య వైద్య మహా సంఘం గౌరవాధ్యక్షులు చంద్రశేఖరరాజు, తెలంగాణా సంఘం గౌరవాధ్యక్షులు డాక్టర్ పంతులు రఘుపతి,స్థానిక శాసన సభ్యులు బీర్ల అయిలయ్య ,ఏపి, తెలంగాణా, కేరళ, కర్ణాటక,తమిళనాడు ఛత్తీస్ ఘడ్,జార్ఖండ్ తోపాటు పలు రాష్ట్రాలనుండి పారంపర్య వైద్యులు,వైద్య పండితులు పెద్ద సంఖ్యలో ఈ సదస్సుకు హాజరయ్యారు. వీరభద్రాచారి కి "వైద్య పండిత బిరుదు" సాధించటం పట్ల పలువురు అభినందనలు తెలియజేశారు. తను చేసిన కృషికి లభించిన గౌరవానికి వీరభద్రాచారి అతిథులకు కృతజ్ఞతలు తెలియజేశారు.



# ఆర్టీసీలో జూలై 9న జాతీయ సమ్మెను జయప్రదం చేద్దాం

- **భారత కార్మికవర్గ ఐక్యపోరాటాల స్రవంతిలో భాగస్వామ్యులం అవుదాం**
- **ఆర్టీసీ ఖమ్మం రీజియన్ జేఏసీ నేతలు బత్తినేని హనుమంతరావు,పిల్లి రమేష్,పిట్టల సుధాకర్ ల పిలుపు**

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

భారత కార్మిక వర్గ ఐక్య పోరాటాల స్రవంతిలో ఆర్టీసీ కార్మికులం అందరం భాగస్వామ్యలం అవుతామని,జూలై 9వ తేదీన జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను ఆర్టీసీలో జయప్రదం చేద్దామని,కార్మిక హక్కులను,ఆర్టీసీలను పరిరక్షించుకుందామని ఆర్టీసీ ఖమ్మం రీజియన్ జాయింట్ యాక్షన్ కమిటీ (జాక్) నాయకులు బత్తినేని హనుమంతరావు,పిల్లి రమేష్,పిట్టల సుధాకర్ లు పిలుపునిచ్చారు. ఆదివారం సాయంత్రం ఖమ్మంలోని సిహెచ్.వి.రామయ్య స్మారక భవనం (ఎస్ డబ్ల్యూ ఎఫ్ కార్యాలయం) లో గుండు మాధవ రావు,బూదాటి శ్రీనివాసరెడ్డి ల అధ్యక్షతన ఏర్పాటైన ఆర్టీసీ ఖమ్మం రీజియన్ జాయింట్ యాక్షన్ కమిటీ సమావేశంలో స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ (ఐఎన్ టియుసి అనుబంధం) రాష్ట్ర ప్రచార కార్యదర్శి బత్తినేని హనుమంతరావు, ఎంప్లాయిస్ యూనియన్ ఖమ్మం రీజినల్ కార్యదర్శి పిల్లి రమేష్,ఎస్ డబ్ల్యూ ఎఫ్ ఖమ్మం రీజియన్ కార్యదర్శి పిట్టల సుధాకర్ లు మాట్లాడారు. భారతదేశంలో కార్మికవర్గం పోరాడి సాధించుకున్న కార్మిక హక్కులు,సౌకర్యాలను కేంద్ర ప్రభుత్వం చట్టాల మార్పు పేరుతో నాలుగు లేబర్ కోడ్ లుగా రూపొందించి భారత కార్మిక వర్గాన్ని పెట్టుబడిదారులకు పారిశ్రామిక వేత్తలకు కట్టుబానిసలుగా చేసే విధానాలను రూపొందిస్తోందని ఆరోపించారు. దేశంలో ఆర్టీసీలను రవాణా రంగాన్ని నిర్వీర్యం చేస్తుందన్నారు. తెలంగాణ ఆర్టీసీలో ఎలక్ట్రికల్ బస్సులను ప్రవేశపెట్టి సంస్థను క్రమంగా ప్రైవేటు ఆపరేటర్లకు అప్ప చెప్పాలని చూస్తున్నారని ఆరోపించారు.ఆర్టీసీలో కార్మికులపై పెంచిన పనిభారాలను తగ్గించాలని,కార్మిక సంఘాలపై ఆంక్షలు ఎత్తివేయాలని,ప్రజా రవాణారంగం ఆర్టీసీ ని పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ ఆర్టీసీ కార్మికవర్గం మొత్తం జాతీయ సార్వత్రిక సమ్మెలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆర్టీసీ ఎస్ డబ్ల్యూఎఫ్,ఎంప్లాయిస్ యూనియన్,స్టాఫ్ అండ్ వర్కర్స్ యూనియన్ ల నాయకులు పగిళ్లపల్లి నరసింహారావు,బేతంపూడి బుచ్చిబాబు ,దేశబోయిన జగన్నాథం,గుగ్గిళ్ళ రోశయ్య,బుగ్గవీట్టి లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ గ్రామ అధ్యక్షుడుగా గుండ్ల ప్రవీణ్ మాదిగ

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**



చింతకాని మండలం చిన్నమండవ గ్రామంలో ఎమ్మార్పీఎస్ గ్రామ కమిటీ సమావేశం జొన్నలగడ్డ పుల్లారావు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది.. గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు గుండ్ల ప్రవీణ్ మాదిగ ఏకగ్రీవంగా ఏన్నుపోవడం జరిగింది... కమిటీలో 15 మందికి చోటు కల్పించడం జరిగింది.. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ నాపై నమ్మకం అధ్యక్ష బాధ్యతలు ఇచ్చినందుకు కృష్ణమాదిగ ఏ పిలుపునిచ్చి ఉద్యమం కోసం కృషి చేస్తానని అన్నారు... ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి రవీందర్, మండల అధ్యక్షులు చిర్రా ఉపేందర్, హరికృష్ణ ,దిలీప్ అరుణ్ ప్రకాష్, రాజు, మురళి, వేణు, శ్రీను, తిరుపతి రావు, ప్రసన ,కిశోర్,మహేష్ , నాగరాజు, వెంకటేశ్వర్లు, సంగీతరావు, నాగరాజు, ప్రభుదాస్, యాకోబు అప్పారావు, తదితర్లు పాల్గోన్నారు.....



# బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జూలై 9 ఆటో డ్రైవర్ల బందు పోస్టర్ ఆవిష్కరణ

**ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు:**

బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో సమావేశాన్ని నాయకులు ఎండీ వై పాషా అధ్యక్షతన ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా జూలై 9 ఆటో డ్రైవర్ల బందు పోస్టర్ లను ఆవిష్కరించారు . అనంతరం ఆటో యూనియన్ జేఏసీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన పనిగంటలు 10 గంటలకు తీసుకురావడానికి యూనియన్ జేఏసీ తీవ్రంగా ఖండిస్తూ రేపు ఉదయం జీవో పత్రాలను దహనం చేయాలని పిలుపునిచ్చింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్లకు ఇస్తానన్న వాగ్దానం 12 వేల రూపాయలు ఇవ్వాలి, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలి , జాతీయ కార్మిక సంఘాలు , స్వతంత్ర ఫెడరేషన్ లు, రాష్ట్ర వ్యాపిత కార్మిక సంఘాలు జూలై 09 జాతీయ సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని ఈ సమ్మెలో కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొనాలని అన్నారు . 10 సంవత్సరాలు జైలు శిక్ష , ఏడు లక్షల జరిమానా ట్రాన్స్ పోర్ట్ డ్రైవర్లకు కఠినంగా శిక్ష విధించే భారత న్యాయ సంహిత సెక్షన్ 106(1)(2) ని రద్దు చేయాలి . అలాగే టూవీలర్ ద్వారా నడుస్తున్న రాపిడో ఓలా ఉబర్ లాంటి సంస్థల రద్దు చేయాలి అని కోరారు . ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టి యు సి నుండి మైస ఆంజనేయులు , మేకల వినోద్ , సీఐటీయూ ( ఏ ఐ ఆర్ టి డబ్ల్యూ ఎఫ్ ) ప్రధాన కార్యదర్శి జిల్లా ఉపేందర్ , రాందాస్ , ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జాకీర్ బాయ్ , పేరబోయిన మోహన్ రావు , బి ఆర్ టి యు జిల్లా నాయకులు ఎస్ కే సత్తార్ , సంఘ వేణు , టి యు సి ఐ జిల్లా అధ్యక్షులు శ్రీను , నాయకులు లక్ష్మీనారాయణ , టి ఎన్ టి యు సి జిల్లా నాయకులు మీగడ రామారావు తదితరులు పాల్గొన్నారు .

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్: పొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక

# ఎన్నేళ్ళైనా!

ఎన్నిసమస్యలున్నా
పరిష్కారాలు సున్నా!
నిజాయితీకన్నా వీళ్ళకి
రాజకీయం మిన్న!

వర్షా కాలం వచ్చిందంటే
మురికివాడలు సరే!
డ్రైనేజ్ లు పొంగి
అపార్ట్మెంట్లే మునక!

ఎండాకాలం వస్తే
తాగునీటి సమస్య
ఖాళీకడవలు పట్టి
దాహార్తితో జనం!

పల్లెటూళ్లకు ఇంకా
రోడ్లవసతిలేదు!
లోతట్టుగ్రామాలకు
వైద్యం తీరని కల!

ఐదేళ్లకొకసారి
ఎన్నికల వాగ్దానాలు!

ప్రాథమిక సమస్యలే
ఎప్పటికీ తీరవు!

దేశాలు తిరుగుతారు
అప్పులు తెస్తారు!
దేశాన్ని ఉద్ధరిస్తారు!
పేదల రొదలు తీరవు!

వేయి మాటలేల?
నీళ్లు,నివాసం,విద్య
వైద్యం,న్యాయం..అన్నీ
రాజకీయ వాగ్దానాలే!

ఎన్నేళ్ళైనా! అవి
రాజకీయపరిష్కారాలే!
పేదలు మర్దిల్లు!
రాజకీయం వర్ధిల్లు!

-తమ్మినేని అక్కిరాజు
హైదరాబాద్



## బీసీ గురుకులానికి 50 ఫ్యాన్లు అందజేసిన కంచం అంజయ్య

మొయినబాద్,తెలంగాణ ముచ్చట్లు:

మహాత్మ జ్యోతిబా పూలే బీసీ గురుకుల పాఠశాల, కళాశాలలో విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు శివ ప్రసాద్, లాలు ప్రసాద్ తండ్రి కంచం అంజయ్య తమ పిల్లల విద్యా స్థలానికి మానవీయంగా 50 ఫ్యాన్లను అందజేశారు. గురుకుల పాఠశాల అవసరాలను గుర్తించి స్వచ్ఛందంగా ఫ్యాన్లను అందజేయడం పట్ల పాఠశాల సిబ్బంది కృతజ్ఞతలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎంజేపీ గురుకుల సెక్రటరీ సైదులు, ప్రిన్సిపాల్ జంగం నరేష్, పాఠశాల తరపున కంచం అంజయ్యకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఆర్ట్ టీచర్ రాజేష్, పీడీ శ్రీనివాస్, దేవులపల్లి రమేశ్, రాథోడ్ మోహన్, కిరణ్, విద్యార్థులు పాల్గొన్నారు.



## మలకపల్లిలో ఘనంగా జగ్జీవన్ రామ్ వర్ధంతి వేడుకలు

ధర్మసాగర్, తెలంగాణ ముచ్చట్లు:

డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ 39వ వర్ధంతిని పురస్కరించుకుని మలకపల్లి అంబేద్కర్ కూడలిలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తాటికాయల కొమురయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన దళిత జనకళ మండలి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు మంద స్వామి మాట్లాడుతూ - "ప్రతి ఏటా అంబేద్కర్, జగ్జీవన్ రామ్ జయంతి ఉత్సవాల సందర్భంగా అంబేద్కర్ వాదులను తెలంగాణ ప్రభుత్వం 'దళిత రత్న' అవార్డుతో గౌరవిస్తోంది. 2025 సంవత్సరానికి ఈ గౌరవనీయమైన అవార్డు తాటికాయల కొమురయ్యకు లభించడం గర్వకారణం" అని పేర్కొన్నారు.

ఈ సందర్భంగా ఇటీవల దళిత రత్న అవార్డు అందుకున్న తాటికాయల కొమురయ్యను అంబేద్కర్ వాదులు, కళాకారులు శాలువాతో ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో కట్కూరి సుధాకర్, దర్శనాల నవీన్, టి. రవితేజ, బి. కుమార్, టి. అశోక్, బి. శ్రీను, బి. సురేష్, డి. రత్నం, టి. కనకయ్య తదితరులు






# గ్లోబల్ సౌత్‌కు న్యాయం జరగాలి

(మొదటి పేజీ తరువాయి)

"ప్రపంచ ఆర్థికాభివృద్ధికి ఎంతో దోహదపడే గ్లోబల్ సౌత్ దేశాలు చివరకు ద్వంద్వ ప్రమాణాల కారణంగా బాధితదేశాలుగా మిగిలిపోతున్నాయి. అభివృద్ధి, వనరుల పంపిణీ, భద్రత వంటి ఏ రంగంలో చూసినా గ్లోబల్ సౌత్ దేశాలకు దక్కేది శూన్యం. వాతావరణ మార్పుల కట్టడికి ఆర్థిక సాయం, సుస్థిరాభివృద్ధి, అధునాతన సాంకేతికత బదిలీ వంటి అంశాల్లో గ్లోబల్‌సౌత్ దేశాలు తీవ్ర వివక్షను ఎదుర్కొంటున్నాయి.

ఐక్యరాజ్యసమితి భద్రతా మండలి వంటి అంతర్జాతీయ వ్యవస్థలు, సంస్థలను తక్షణం సంస్కరణల బాట పట్టించి దక్షిణార్ధ గోళ దేశాలకు న్యాయం జరిగేలా చూడాలి. విశ్వ ఆర్థికానికి కీలక భాగస్వామిగా ఉండి కూడా ప్రధాన నిర్ణయాత్మక వేదికలపై గ్లోబల్‌సౌత్‌కు స్థానం దక్కడం లేదు. వాటి వాణి వినపడటం లేదు.

ఇది ప్రాతినిధ్యం దక్కట్లేదనే మాట కంటే విశ్వసనీయంగా, ప్రభావవంతంగా పనిచేసి కూడా ఎలాంటి ప్రయోజనం, లబ్ధి పొందలేపోవడమే గ్లోబల్ సౌత్ దేశాలకు అశనిపాతమవుతోంది. 20వ శతాబ్దంలో ఆవిర్భవించిన ఎన్నో కీలక అంతర్జాతీయ వ్యవస్థల్లో మూడింట రెండొంతుల జనాభాకు అసలు ప్రాతినిధ్యమే దక్కడం లేదు.



గ్లోబల్‌సౌత్ దేశాలు లేకుండా ఇలాంటి వ్యవస్థలన్నీ సిమ్‌కార్డు ఉన్నా నెట్‌వర్క్‌లేని మొబైల్ ఫోన్ లాంటివే" అని మోదీ వ్యాఖ్యానించారు.

**ఉగ్రవాదంపై సమిష్టి పోరు**

ఉగ్రవాదంపై ప్రపంచ దేశాలన్నీ సమిష్టిగా పోరాడాల్సిన అవసరం చాలా ఉందని మోదీ పిలుపునిచ్చారు. పహల్గాంలో అమాయక పర్యాటకులపై పాక్ ప్రేరేపిత జైషే ముష్కర మతా జరిపిన పాశవిక దాడిని ఈ సందర్భంగా బ్రిక్స్ దేశాధినేతలకు ఆయన గుర్తు చేశారు. బ్రిక్స్ వేదికగా ఆ దాడిని మరోసారి ఆయన తీవ్రంగా ఖండించారు. ఈ విషయంలో ప్రపంచ దేశాలన్నీ భారత్‌కు అండగా నిలిచాయని గుర్తు చేసుకు న్నారు. మరోసారి అలాంటి దుస్సాహసానికి పాల్పడకుండా పాక్‌కు మర్చిపోలేని రీతిలో సైనికంగా గుణపాఠం చెప్పామన్నారు. ఉగ్ర మూలాలను పెకిలించివేయనిదే ప్రపంచ శాంతి అసాధ్యమన్నారు.

**టైప్‌రైటర్లతో నేటి సాఫ్ట్‌వేర్ నడవదు**

"సమకాలీన ప్రపంచం, కాలానికి తగ్గట్లుగా మేం మారతాం అని ప్రస్ఫుటంగా తెలియజెప్పేందుకే బ్రిక్స్ కూటమిలోకి కొత్త దేశాలను ఆహ్వానిస్తున్నాం. మా బాటలోనే ఐరాస భద్రతా మండలి, ప్రపంచ వాణిజ్య సంస్థ, బహుళజాతి అభివృద్ధి బ్యాంక్‌లు సంస్కరణలను తీసుకొచ్చి తమ చిత్తశుద్ధిని చాటాలి" అని మోదీ హితవు పలికారు. కృత్రిమమేధ యుగంలో సాంకేతికత వారం వారం అప్‌డేట్ అవుతోంది.

అలాంటప్పుడు 80 ఏళ్ల క్రితం ఏర్పడిన ఐరాస వంటి అంతర్జాతీయ సంస్థల్లో ఎప్పటికప్పుడు సంస్కరణల అప్‌డేట్లు జరగాల్సిందే. 20వ శతాబ్దినాటి టైప్‌రైటర్లతో 21వ శతాబ్దంలోని అధునాతన సాఫ్ట్‌వేర్ నడవదు. స్వీయ ప్రయోజనాలకంటే కూడా భారత్ మానవాళి ప్రయోజనాలకే పట్టకడుతుంది. బ్రిక్స్‌దేశాలతో కలిసి సమష్టిగా అన్ని రంగాల్లో నిర్మాణాత్మకమైన ప్రాతినిధ్యం వహించేందుకు మేం సదా సిద్ధంగా ఉన్నాం" అని మోదీ అన్నారు.

# ఎలాన్ మస్క్ రాజకీయ అరంగేట్రం.. 'అమెరికా పార్టీ' స్థాపనతో సంచలనం

(మొదటి పేజీ తరువాయి)

ప్రపంచ కుబేరుడు ఎలాన్ మస్క్ అన్నంత పనీ చేశారు. అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ రెండోసారి విజయం సాధించేందుకు తోడ్పడి, అదే ట్రంప్‌తో విభేదాలతో బయటికొచ్చిన మస్క్.. కొద్దిరోజులుగా చెబుతున్నట్టుగా 'అమెరికా పార్టీ' పేరిట కొత్త రాజకీయ పార్టీని స్థాపిస్తున్నట్టు ప్రకటించారు. ఈ మేరకు శనివారం 'ఎక్స్'లో వరుసగా పోస్టులు పెట్టారు. అమెరికాలో ఇప్పుడున్న రెండు పెద్ద పార్టీలు డెమొక్రటిక్, రిపబ్లికన్ పార్టీలతో ఎలాంటి ప్రయోజనం లేదని.. ప్రజలు నిజమైన రాజకీయ మార్పును కోరుకుంటున్నారని మస్క్ పేర్కొన్నారు. ఇటీవల తాను నిర్వహించిన పోల్‌లో మూడింట రెండొంతుల మంది కొత్త పార్టీ అవసరమని తేల్చారని చెప్పారు. "మీ స్వేచ్ఛను తిరిగి మీకు అందజేసేందుకు ఈ రోజు అమెరికా పార్టీ ఏర్పాటైంది. చెత్త, పనికిరాని నిర్ణయాలతో మనదేశాన్ని దివాలా తీయించే పరిస్థితి నెలకొంది. మనం ఈ ఏక పార్టీ వ్యవస్థను తుత్తునీయులు చేయబోతున్నాం" అని మస్క్ పేర్కొన్నారు. అమెరికాలో నిజానికి రెండు పెద్ద రాజకీయ పార్టీలు ఉన్నా.. అవి ఒకే తీరులో పనిచేస్తున్నాయన్న ఉద్దేశంతో ఏక పార్టీ వ్యవస్థగా ఆయన అభివర్ణించారు.

**ట్రంప్‌ను గెలిపించి.. విభేదించి..**



వాస్తవానికి గత అధ్యక్ష ఎన్నికలకు ముందు ట్రంప్‌కు మస్క్ గట్టి మద్దతుదారుగా నిలిచారు. ట్రంప్ గెలవడం కోసం ప్రచారం చేయడమేకాదు.. వందల కోట్ల డాలర్లు ఖర్చుపెట్టారు. ట్రంప్ అధ్యక్షుడిగా గెలిచాక ప్రభుత్వ వ్యయాలను తగ్గించడం కోసం ఏర్పాటు చేసిన 'డిపార్ట్‌మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ఎఫిషియెన్సీ (డోజ్)'కు ఎలాన్ మస్క్ చీఫ్‌గా కూడా వ్యవహరించారు. కానీ ట్రంప్ ప్రభుత్వం తలపెట్టిన 'బిగ్ బ్యూటీఫుల్ యాక్ట్'ను మస్క్ తీవ్రంగా వ్యతిరేకిస్తూ డోజ్ నుంచి బయటికి వచ్చారు. ఈ క్రమంలో ట్రంప్, మస్క్ మధ్య తీవ్ర విమర్శల యుద్ధం నడిచింది. ఒకదశలో మస్క్‌ను దేశం నుంచి గెంటివేయడానికి సిద్ధమన్నట్టుగా కూడా ట్రంప్ మాట్లాడారు. ఈ క్రమంలోనే కొత్త రాజకీయ పార్టీ పెడతానని మస్క్ చెబుతూ వచ్చారు. తాజాగా 'అమెరికా పార్టీ'ని స్థాపిస్తున్నట్టు ప్రకటించారు. అయితే పార్టీకి సంబంధించి ఎలాంటి వివరాలనూ మస్క్ వెల్లడించలేదు. కొత్త పార్టీ పెట్టాలంటే అమెరికా ఫెడరల్ ఎన్నికల కమిషన్‌లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఇటీవలికాలంలో ఎన్నికల కమిషన్‌కు వచ్చిన దరఖాస్తుల్లో ఎక్కడా అమెరికా పార్టీ పేరిట దరఖాస్తు లేదని సీఎన్ఎన్ వార్తా సంస్థ పేర్కొంది.

**ట్రంప్‌కు దెబ్బపడుతుందా?**

ఎలాన్ మస్క్ కొత్త రాజకీయ పార్టీతో రిపబ్లికన్ పార్టీకి, ట్రంప్‌కు దెబ్బతగులుతుందా? అన్న అంశం చర్చనీయాంశంగా మారింది. దీనిపై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. టెక్నాలజీని ఎక్కువగా వినియోగించే యువతతోపాటు పలు వర్గాల ఓటర్లలో మస్క్‌కు మద్దతు ఉంది. దానికి తోడు ట్రంప్ వ్యతిరేకులు, తటస్థ ఓటర్లు మస్క్ పార్టీ వైపు చూస్తే... రిపబ్లికన్ పార్టీపై ప్రభావం పడే అవకాశం ఉందని విశ్లేషకులు చెబుతున్నారు. అయితే ఇదే సమయంలో డెమొక్రటిక్ పార్టీకి సెనేట్, ప్రతినిధుల సభల్లో ప్రాతినిధ్యం తగ్గితే.. బలమైన ప్రతిపక్షం లేకుండా పోతుందని, ఇది ట్రంప్‌కు కలిసి వస్తుందనే అభిప్రాయాలు కూడా వ్యక్తమవుతున్నాయి.

**కొత్త పార్టీ.. అంత సులువేం కాదు!**

అమెరికా రాజకీయ విధానం చాలా వరకు రెండు పార్టీల వ్యవస్థకే అనుకూలంగా ఉంటుంది. ఇంతకుముందు గ్రీన్ పార్టీ, లిబర్టేరియన్ పార్టీ వంటివి వచ్చినా పెద్దగా ప్రభావం చూపలేకపోయాయి. మస్క్‌కు ఎంత ప్రతిష్ఠ, సంపద ఉన్నా కొత్త పార్టీ అంత సులువుకాదని విశ్లేషకులు స్పష్టం చేస్తున్నారు. ఇక అమెరికాలో పుట్టినవారికి మాత్రమే అధ్యక్ష పదవికి పోటీపడే అవకాశం ఉంటుంది. మస్క్ దక్షిణాఫ్రికాలో జన్మించారు కాబట్టి తన పార్టీ ప్రజల్లో మద్దతు పొందినా కూడా మస్క్ అధ్యక్షుడు అయ్యే అవకాశమే లేదు. నిజానికి మస్క్ వ్యూహాలు కూడా భిన్నంగా ఉన్నాయి. గతంలో పలుమార్లు ఆయన చెప్పిన అంశాల మేరకు.. అమెరికా చట్టసభలైన సెనేట్, ప్రతినిధుల సభల్లో కొన్ని సీట్లను మస్క్ పార్టీ గెలుచుకుంటే చాలు. ఏవైనా బిల్లులను వ్యతిరేకించేందుకు, ఆమోదించేందుకు ఆ బలం సరిపోతుందని ఆయన ఆలోచన.

# ఘనంగా దలైలామా జన్మదిన వేడుకలు

(మొదటి పేజీ తరువాయి)


టిబెటన్ల అత్యున్నత ఆధ్యాత్మిక గురువు, బౌద్ధమతాన్ని విస్తృతంగా ప్రచారంచేస్తున్న 14వ దలైలామా టెంజిన్ గ్యాట్సో 90వ పుట్టినరోజు వేడుకలు హిమాచల్‌ప్రదేశ్‌లో ఆదివారం ఘనంగా జరిగాయి. ప్రపంచదేశాల నుంచి వేలాదిగా తరలివచ్చిన భౌద్ధ భిక్షువులు, బౌద్ధులు, పలువురు ప్రముఖుల సమక్షంలో ట్సుగ్లాంగ్‌ఖాంగ్ దలైలామా ఆలయం ప్రాంగణంలో జన్మదిన వేడుకలు జరిగాయి.

కంగ్రా జిల్లాలోని మెక్‌లియోడ్‌గంజ్ పట్టణంలో జరిగిన ఈ వేడుకలకు పెద్దసంఖ్యలో విద్యార్థులు, నృత్యకారులు, నేపథ్యగాయకులు హాజరయ్యారు. ప్రపంచ శాంతి, మత సామరస్యం కోసం అలుపెరగకుండా పోరాడుతున్న దలైలామాకు తమ మద్దతు ఇకమీదటా కొనసాగుతుందని వేడుకల వేదికపై ఆసీనులైన పలు దేశాల రాజకీయ ప్రముఖులు ప్రకటించారు. ఒక్కో దశాబ్ద జీవితానికి ఒక అంతస్తు గుర్తుగా సిద్ధంచేసిన 9 అంతస్తుల కేక్‌ను కట్ చేశాక వేలాది మంది బౌద్ధుల సమక్షంలో దలైలామా ప్రసంగించారు.

" జనులందరికీ సేవచేయాలన్న నా సంకల్పానికి మీ ప్రేమే స్ఫూర్తిగా నిలుస్తోంది. శాంతిదేవుడైన 'బోధిసత్వాచార్యావతార' చూపిన మార్గంలోనే నిరంతరం నడుస్తున్నా. ఇంద్రియజ్ఞానమున్న జనులంతా నా సోదరసోదరీమణులు, స్నేహితులే. నా శక్తిమేరకు మీకు సేవ చేస్తా. నా పుట్టినరోజు అని తెల్సుకుని అమితానందంతో ఇంతదూరం మెచ్చి వేడుకల్లో భాగస్వాములైన మీకందరికీ మనస్ఫూర్తిగా ధాంక్యూ" అని దలైలామా వ్యాఖ్యానించారు. "ఎక్కువ మంది జనముంటే మరింత ఎక్కువగా హృదయానందం పొంగిపొర్లుతుంది. ఆ ఆనందం నాకెంతో స్ఫూర్తినిస్తుంది. బోధిచిత్తాన్నే నేను ఆచరిస్తా. ప్రజల్ని నా వైపునకు తిప్పుకోవాలనే స్వార్థ లక్ష్యాలు పెట్టుకోవడం కంటే ప్రజలకు సేవ చేయడంపైనే నా దృష్టంతా ఉంటుంది" అని దలైలామా అన్నారు. కేంద్ర మంత్రులు కిరెణ్ రిజిజు, రాజీవ్ రంజన్ సింగ్, అరుణాచల్ ప్రదేశ్ ముఖ్యమంత్రి పెమా ఖండూ, సిక్కిం మంత్రి సోనమ్ లామా, హాలీవుడ్ సీనియర్ నటుడు రిచర్డ్ గెరె తదితరులు ఈ సందర్భంగా మాట్లాడారు. "ప్రాచీన జ్ఞానసంపదకు, ఆధునిక ప్రపంచానికి సజీవ వారధి దలైలామా. ఆర్యభూమిలో దలైలామా దశాబ్దాలుగా ఉండిపోవడం మనకెంతో సంతోషకరం" అని రిజిజు పొగిడారు.



# ఉదయాన్నే ఈ నీటిని తాగండి



తులసి ఆకులకు చాలా ప్రత్యేకత ఉంటుంది. వీటివల్ల ఆరోగ్యం బాగుంటుంది అంటారు ఆయుర్వేద నిపుణులు. తులసిలో ఎన్నో ఔషధ గుణాలు ఉంటాయి. అందుకే ఆరోగ్యానికి మేలు చేస్తుంది తులసి. ఈ ఆకులను రాత్రి మొత్తం నానబెట్టి ఉదయమే ఖాళీ కడుపుతో తీసుకోవాలి. తులసిలో అడాప్టోజెనిక్ గుణాలు ఉన్నాయి. అంటే శరీరం ఒత్తిడిని ఎదుర్కోవటానికి తులసి నీరు సహాయపడుతుంది. తులసీ నీటి ఉపయోగాలేంటో ఇక్కడ తెలుసుకుందాం. యాంటీఆక్సిడెంట్, యాంటీమైక్రోబయల్ లక్షణాలు నిండివున్న తులసి రోగనిరోధక వ్యవస్థను పునరుద్ధరించడానికి, ఇన్ఫెక్షన్లతో పోరాడటానికి సహాయపడుతుంది. వేసవిలో తులసి నీరు తాగడం వల్ల ఎన్నో ప్రయోజనాలు ఉంటున్నాయి అంటున్నారు ఆరోగ్య నిపుణులు. ఖాళీ కడుపుతో తులసి నీటిని తాగాలి అంటున్నారు నిపుణులు. ఇలా తాగడం వల్ల జీర్ణ సమస్యలు, కడుపునొప్పి, గ్యాస్, అసిడిటీ వంటి అసౌకర్యాల నుండి ఉపశమనం పొందవచ్చు. అంతేకాదు శరీరాన్ని శుభ్రపరచడంలో, ఆరోగ్యకరమైన జీర్ణ ప్రక్రియను ప్రారంభించడంలో మేలు చేస్తుంది తులసి నీరు. దాని యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీమైక్రోబయల్ లక్షణాలతో, తులసి నీరు దగ్గు, జలుబు లక్షణాలను తగ్గించడంలో సహాయపడుతుంది. శ్వాసకోశ ఆరోగ్యాన్ని సమర్థవంతంగా బలోపేతం చేస్తుంది.తులసి ఆకులు సహజమైన డిటాక్సిఫైయర్. ఉదయాన్నే పరగడుపున తులసి నీటిని తాగడం వల్ల డిటాక్సిఫికేషన్ జరుగుతుంది అంటున్నారు నిపుణులు. ముఖ్యంగా ఉదయాన్నే ఖాళీ కడుపుతో తులసి నీటిని తాగడం వల్ల శరీరంలోని టాక్సిన్స్, క్రిములు బయటకు వెళ్లిపోతాయి. జీర్ణ సంబంధ వ్యాధులు దూరంగా ఉంటాయి.తులసి నీటిని తాగడం వల్ల చర్మ ఆరోగ్యానికి కూడా సహాయపడుతుంది.



## ఉప్పు ఎక్కువగా తీసుకుంటే మరణమే?

ఉప్పు షడ్రుచులలో ఒకటి. మనుషులు ఎలాంటి ఆహారం తీసుకున్నా.. అందులో లవణం లేకపోతే రుచి ఉండదు. ఉప్పు రుచిని మాత్రమే కాకుండా శరీరాన్ని అదుపులో ఉంచడానికి ఉపయోగపడుతుంది. కండరాల సంకోచం, నరాల పనితీరులో ఉపయోగపడుతుంది. ఆహారంలో ఉప్పు అవసరమైనంత వాడితేనే ఆరోగ్యంగా ఉంటారు. లేకుంటే అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. ఉప్పును తక్కువగా తీసుకుంటే నీరసంగా ఉంటుంది. అయితే ఎక్కువగా తీసుకున్నా గుండె సంబంధిత వ్యాధులు వస్తాయి. ఆహార పదార్థాల్లో రుచికోసం ఉప్పు వాడకం బాగా పెరిగిపోయింది. దీంతో ప్రతీ ఏడాది 18.9 లక్షల మరణాలు సంభవిస్తున్నాయని ఔశీతీశ్రీస నవఇశ్రీష్ట్ర వాతీస్త్రఇఅఱంశ్‌ఱశీ (ఔనూ) తెలిపింది. అయితే ఎంత మోతాదులో ఉప్పు తీసుకోవాలి? ఆహారంలో ఉప్పు ఎక్కువగా తినేవారికి గుండె జబ్బులు త్వరగా వస్తాయి. అధిక రక్త పోటు నుంచి మూత్రపిండాల వ్యాధి, ఎముకల నష్టం, అధిక దాహం వంటి సమస్యలు వస్తాయి. ఉప్పులో సోడియం అధికంగా ఉంటుంది. దీంతో బీపీ ఎక్కువై గుండెపోటుకు గురయ్యే అవకాశం ఉంది. ఒక్కోసారి గుండు ప్రమాదం తీవ్రమై చనిపోయే ప్రమాదం కూడా ఉంది. ఉప్పు ఎక్కువగా తీసుకుంటే శరీరంలో మూత్ర పిండాలపై కూడా ప్రభావం ఉంటుంది.అయితే ఉప్పు ఎక్కువగా తీసుకోవడం వల్ల ప్రతీ సంవత్సరం 18.9 లక్షల మంది మరణిస్తున్నట్లు డబ్ల్యూ హెచ్ వో తెలిపింది. ప్రస్తుతం టేస్ట్ కోసం ఎక్కువగా ఉప్పును వినియోగిస్తున్నారట. అంతేకాకుండా ఫ్రైడ్ ఫుడ్, జింక్ ఫుడ్ లల్లో ఉప్పు మలినంగా మారి శరీరానికి హాని కలిగిస్తుందని తెలిపారు. ప్రాసెస్ చేసిన ఆహారంలో ఎక్కువగా ఉప్పు వినియోగమై శరీరానికి హానిని కలిగిస్తుందన్నారు. అంతేకాకుండా కూరల్లో ఉప్పు తక్కువైనప్పుడు పచ్చి ఉప్పువేయడం ప్రమాదమేనని హెచ్చరిస్తున్నారు.



## రెగ్యులర్ డేట్ కంటే ముందే పీరియడ్స్ రావాలా ?

ప్రశాంతమైన, ఆరోగ్యకరమైన జీవనశైలి ఉంటే.. మనిషికి అనారోగ్యాలు దరిచేరవు. ఒత్తిడి, ఆందోళనతో పాటు మారిన ఆహారపు అలవాట్లు కూడా స్త్రీలలో రుతుక్రమం ఆలస్యంగా రావడానికి ప్రధాన కారణాలు. ఒత్తిడి పెరిగితే శరీరంలో కార్టిసోల్ అనే హార్మోన్ రిలీజ్ అవుతుంది. ఇది రుతుక్రమ చక్రం మార్పుకు కారణమవుతుంది. హార్మోన్ అసమతుల్యత వల్ల పీరియడ్స్ ఆలస్యమయ్యే అవకాశాలున్నాయి. మితిమీరిన వ్యాయామాలు కూడా ఒక రీజన్ కావొచ్చని వైద్యులు సూచిస్తున్నారు. అంతేకాదు.. థైరాయిడ్, అధిక బరువు ఉన్నవారిలోనూ హార్మోన్ల ఇన్ బ్యాలెన్స్ కామన్ గా ఉంటుంది. %ూజూ% సమస్య ఉన్నవారు కూడా సమయానికి పీరియడ్స్ రాక ఇబ్బంది పడుతుంటారు. మీరు అనుకున్న డేట్ కంటే పీరియడ్స్ ముందుగా రావడానికి మందులు మింగే కంటే.. ఇంట్లోనే కొన్ని ఆహారాలను తినడం మేలు. అవేంటో చూద్దాం.అందరి వంటింట్లో ఉండే ఆహార పదార్థం వాము. దీనిని బెల్లంతో కలిపి తింటే.. పీరియడ్స్ సమయంలో వచ్చే నొప్పి తీవ్రత తగ్గుతుంది. రోజూ ఉదయాన్నే.. ఒక గ్లాసు నీటిలో టీ స్పూన్ వాము, టీ స్పూన్ బెల్లం తురుమును వేసి మరిగించాలి. కాస్త గోరువెచ్చగా చల్లారిన తర్వాత తాగాలి. ఇలా క్రమం తప్పకుండా తాగితే పీరియడ్స్ రెగ్యులర్ అయ్యే ఛాన్స్ ఉంది. వంటింట్లోనే ఉండే మరో దినుసు.. ధనియాలు. ధనియాలు కూడా పీరియడ్స్ త్వరగా రావడానికి సహాయపడుతాయి. 2 కప్పుల నీటిలో ఒక టీ స్పూన్ ధనియాలను వేసి.. చిన్న మంటపై మరిగించాలి. ఈ మిశ్రమాన్ని వడకట్టి గోరువెచ్చగా చల్లారాక తాగాలి. దీనిని రోజుకు 3 సార్లు తాగితే రుతుక్రమం త్వరగా వస్తుంది.దానిమ్మను ఎక్కువగా తిన్నా, దానిమ్మ జ్యూస్ తాగినా రెగ్యులర్ గా పీరియడ్స్ వచ్చే అవకాశాలున్నాయి. 10-15 రోజులపాటు ఇలా చేస్తే.. నెలసరి త్వరగా వస్తుంది. పీరియడ్స్ అనగానే ముందుగా గుర్తొచ్చేది బొప్పాయి. బొప్పాయిలో కెరోటిన్, ఈస్ట్రోజన్ హార్మోన్లను పెంచే గుణం ఉంటుంది. అందుకే రోజూ బొప్పాయి తింటే.. రుతుక్రమం రెగ్యులర్ అవుతుంది. రోజుకు 2 సార్లు తిన్నా, బొప్పాయి జ్యూస్ తాగినా పీరియడ్స్ రెగ్యులర్ అవుతాయి.




## గుండెల్లో మంట దేనికి సంకేతం?



కొన్ని ఆరోగ్య సమస్యలు పెద్ద హానికరమైనవి కాకపోవచ్చు. కానీ వాటి లక్షణాలు మాత్రం ఏదో జరుగుతుందనే అనుమానాలు రేకెత్తిస్తాయి. ప్రాణహాని సంభవిస్తుందేమోననే భయాన్ని కలిగిస్తాయి.అలాంటి వాటిలో గుండెలో లేదా ఛాతీలో మంట ఒకటి. కానీ ఇది ఎసిడిటీవల్ల వచ్చే సాధారణ సమస్యగా నిపుణులు పేర్కొంటున్నారు. కొన్ని చిట్కాలతో తగ్గించుకోవచ్చని సూచిస్తున్నారు. అదెలాగో చూద్దాం. రాత్రిపూట పడుకున్నప్పుడు లేదా పొద్దున్న లేవగానే గుండెల్లో మంటగా అనిపించడం గుండె జబ్బు లక్షణం ఏమాత్రం కాదు. ఇది శరీరంలోని యాసిడ్ రిఫ్లెక్స్ వల్ల తలెత్తే సాధారణ సమస్య. జంక్ అండ్ స్పైసీ ఫుడ్స్ ఎక్కువగా తీసుకోవడం, ఆహారం పరిమితికి మించి తినడం, రాత్రిపూట ఆలస్యంగా తినడం, ఉదయం లేట్‌గా నిద్రలేవడం వంటి అలవాట్లతో ఈ సమస్య వస్తుంది. కాబట్టి జీవన శైలిలో, ఆహారపు అలవాట్లలో సరైన మార్పులు చేసుకోవడమే దీనికి చక్కటి పరిష్కారంగా వైద్య నిపుణులు చెప్తున్నారు. అయితే సమస్య తలెత్తినప్పుడు ఇంటిలో పాటించగలిగే కొన్ని రెమెడీస్ కూడా గుండెల్లో మంటను, ఎసిడిటీ సమస్యను తగ్గిస్తాయి. ఎసిడిటీవల్ల వచ్చే గుండెల్లో మంటను తగ్గించడంలో సోంపు వాటర్ అద్భుతంగా పనిచేస్తుంది. అంతేకాకుండా ఇది జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. కడుపులో ఉబ్బరాన్ని, ఇబ్బందిని తొలగిస్తుంది. ఒక టీస్పూన్ సోంపును తీసుకొని ఒక గ్లాసు నీళ్లల్లో రాత్రిపూట నానబెట్టి పొద్దున్న పరిగడుపు తాగుతూ ఉంటే లివర్‌లో పేరుకుపోయే పైత్య రసాలు తొలగిపోతాయి. దీనివల్ల యాసిడ్ రిఫ్లెక్షన్స్ తగ్గి గుండెల్లో, ఛాతీలో మంట వంటి ఇబ్బందుల నుంచి ఉపశమనం కలుగుతుంది. అధిక బరువు సమస్య కూడా దూరం అవుతుంది. పైత్య రసాలవల్ల తలెత్తే గుండె మంటలను తగ్గించడంలో అల్లం నీరు, నిమ్మకాయ అద్భుతంగా పనిచేస్తాయి. ఇవి జీర్ణక్రియ సమస్యలను నివారిస్తాయి. ఎందుకంటే వీటిలో జింజెరోల్ ఎంజైమ్ ఉంటుంది. ఇది యాసిడ్ రిఫ్లెక్స్‌ను నివారించి, జీర్ణ రసాల ఉత్పత్తికి దోహదం చేస్తుంది.

## బీర్ వల్ల ప్రమాదకరమైన వ్యాధులు

మీరు ప్రతిరోజూ బీర్ తాగితే జాగ్రత్తగా ఉండండి, ఎందుకంటే అది మీ ఆరోగ్యాన్ని పాడు చేస్తుంది. ఈరోజుల్లో బీర్ ట్రెండ్ పెరిగిపోవడంతో దాని వల్ల ఎలాంటి హాని జరుగుతుందో తెలియక ప్రజలు దాని వైపు ఆకర్షితులవుతున్నారని ఆరోగ్య నిపుణులు అంటున్నారు.బీర్ మిమ్మల్ని కొంత సమయం పాటు ఒత్తిడి లేకుండా చేస్తుంది. కానీ దీర్ఘకాలంలో అది మీకు శారీరక, మానసిక వ్యాధులను కూడా ఇస్తుంది. మీరు కూడా బీర్‌కు బానిస అయితే దాని వల్ల కలిగే 5 తీవ్రమైన నష్టాలు ఇక్కడ తెలుసుకోండి. బీర్ లో చాలా కేలరీలు ఉంటాయి. దీన్ని రోజూ తీసుకుంటే చాలా కేలరీలు శరీరంలోకి చేరుతాయి. ఇందులో కార్బోహైడ్రేట్ అధిక పరిమాణంలో ఉంటుంది. ఇది బరువును పెంచుతుంది. ఇది కాకుండా, దీన్ని తాగడం వల్ల ఆకలి కూడా పెరుగుతుంది. బీర్ కాలేయానికి కూడా హాని కలిగిస్తుంది. ఎక్కువ కాలం ఆల్కహాల్, బీర్ తాగడం వల్ల లివర్ వాపు, ఫ్యాటీ లివర్, లివర్ సిర్రోసిస్ వంటి ప్రమాదకరమైన వ్యాధులు వస్తాయి. దీనివల్ల కాలేయం కూడా దెబ్బతింటుంది. ఆల్కహాల్ బీర్ కూడా కొన్ని రకాల క్యాన్సర్ల ప్రమాదాన్ని పెంచుతుందని నేషనల్ క్యాన్సర్ ఇన్‌స్టిట్యూట్ అనేక అధ్యయనాల్లో చూపింది. దీని వల్ల నోరు, కాలేయం, రొమ్ము మరియు గొంతు క్యాన్సర్ వస్తుంది. సెప్టెంబరు 2021లో న్యూట్రియెంట్స్ జర్నల్‌లో ప్రచురించబడిన మరొక అధ్యయనంలో ఆల్కహాల్ తాగడం వల్ల జీర్ణవ్యవస్థ క్యాన్సర్‌ను కూడా పెంచుతుందని చెప్పబడిరది.



## మష్రూమ్ కాఫీతో అనేక ఆరోగ్య ప్రయోజనాలు..



టీ ప్రియుల మాదిరిగానే భారతదేశంలో కాఫీ ప్రియులకు కొదవలేదు. ఆఫీసులో పని చేస్తున్నప్పుడు బద్ధకాన్ని తరిమికొట్టాలనుకుంటున్నా లేదా తాజాగా రోజును ప్రారంభించాలన్నా ముందుగా ఒక కప్పు కాఫీ తాగడానికి ఇష్టపడతారు. కాఫీ అనేక కలయికలతో ఉన్నప్పటికీ, వాటిలో అమెరికన్ కాఫీ, ఎస్ప్రెస్సో, డబుల్ షాట్ ఎస్ప్రెస్సో, లాట్టే, మాక్ కాటో, ఫ్రాప్పే, మోచా బాగా ప్రాచుర్యం పొందాయి. ప్రస్తుతం మనం మష్రూమ్ కాఫీ గురించి మాట్లాడబోతున్నాం. అవును మీరు ఎప్పుడైనా మష్రూమ్ కాఫీ తాగారా ? ఇది రుచిగా ఉండటమే కాకుండా ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తుంది. మరి ఆ కాఫీ ఎలా తయారు చేసుకోవాలి, ఎలాంటి ప్రయోజనాలు ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందాం. మష్రూమ్ కాఫీ 1930, 1940 లలో కాఫీ ప్రియులకు అందుబాటులోకి వచ్చింది. అయితే ఈ కాఫీని ఔషధంగా ఉపయోగించారు. ఇది శక్తిని పెంచడమే కాకుండా ఆరోగ్యానికి కూడా ఎంతో ఉపయోగపడుతుందని నిపుణులు తెలిపారు.

లయన్స్ మేన్, రిషి, చాగా, కార్డిసెప్స్ వంటి పుట్టగొడుగులను సాధారణంగా మష్రూమ్ కాఫీ కోసం ఉపయోగిస్తారు. వాటిని ఎండబెట్టి పొడి రూపంలో తయారు చేస్తారు. మష్రూమ్ కాఫీ చేయడానికి, వేడినీరు, ఇన్‌స్టంట్ కాఫీ, మష్రూమ్ పౌడర్ తీసుకోవడమే కాకుండా, మీరు రుచికి అనుగుణంగా పాలు, స్వీటెనర్ కూడా తీసుకోవచ్చు. ముందుగా మీ అవసరానికి అనుగుణంగా కాఫీని తయారు చేసి, ఆపై వంట చేసేటప్పుడు దానికి పుట్టగొడుగుల పొడిని జోడిరచండి. బాగా కలిపిన తర్వాత మీరు స్వీటెనర్‌ను జోడిరచవచ్చు. ఈ విధంగా మీ మష్రూమ్ కాఫీ సిద్ధంగా ఉంటుంది. ఇది చిన్న పరిమాణంలో ప్రారంభించవచ్చు. మష్రూమ్ కాఫీలో మంచి మొత్తంలో యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి మీ మొత్తం ఆరోగ్యాన్ని కాపాడుకోవడంలో ప్రభావవంతంగా ఉంటాయి. పుట్టగొడుగులలో ఫైబర్ పుష్కలంగా ఉంటుంది. ఇది మంచి పేగు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సహాయపడుతుంది. అయితే ఇది పుట్టగొడుగుల నాణ్యత, దానిని తయారుచేసే ప్రక్రియపై ఆధారపడి ఉంటుంది.



## ఇంట్లో మొక్కలు వల్ల అలర్జీ వస్తాయా..?

ఈరోజుల్లో చాలా మంది తమ ఇళ్లు అందంగా కనపడటం కోసం మంచి వర్క్‌తో పాటు చెట్ల మొక్కలను, పూల మొక్కలనుపెంచుకుంటారు. మొక్కలను చూసినప్పుడు మనం రిలీఫ్ కూడా అవుతుంటాం.అయితే ఇంట్లో మనం పెంచే మొక్కలకు సంబంధించిన ఓ అధ్యయనంలో షాకింగ్ విషయాలు వెల్లడయ్యాయి. ఇంట్లో పెంచుకునే మొక్కలే మన ఆరోగ్యానికి అనేక రకాల సమస్యలు తెచ్చిపెడతాయని అధ్యయనంలో పేర్కొన్నారు. ఇంట్లో ఉండే కొన్ని మొక్కలు ఆక్సిజన్ స్థాయిని పెంచుతాయి. అయితే అవి డెంగ్యూ జ్వరం నుండి అలెర్జీలు, ఉబ్బసం వరకు ప్రతిదానికీ ప్రమాదాన్ని కలిగిస్తాయి. డెంగ్యూ జ్వరం వంటి అంటు వ్యాధుల వ్యాప్తికి అలంకార మొక్కలు కూడా కారణమని ఆరోగ్య శాఖ పేర్కొంది. ఇండోర్ పరిస్థితుల వల్ల వేసవిలో కూడా వెస్ట్ నైలు, డెంగ్యూ జ్వరం వంటి అంటు వ్యాధులు ప్రబలుతాయని ఆరోగ్య శాఖ చెబుతోంది. ఇండోర్ ప్లాంట్స్‌లో దోమలు వృద్ధి చెందుతాయి. నీరు, తేమ, ధూళి స్తబ్దత అనేక ఇతర వ్యాధుల ప్రమాదాన్ని కూడా పెంచుతుంది. మట్టికి నీరు పెట్టడమే కాకుండా బాటిళ్లలో మొక్కలను పెంచుతున్నప్పుడు వాటిని మార్చుతూ నీరు చేరకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. కోవిడ్ తర్వాత మాత్రమే ప్రజలు ఇంటి లోపల మొక్కలు పెంచడానికి ఆసక్తి చూపడం ప్రారంభించారు. కానీ ఆకులపై ఉన్న దుమ్ము పొర గాలితో ఇంట్లోకి ఎగిరిపోతుంది. ఇది అలెర్జీ, ఆస్తమా ప్రమాదానికి కూడా కారణమవుతుంది.




# 143 గనుల మూసివేత

## ఎన్‌ఎఫ్‌టీడీసీతో సింగరేణి ఎంఓయూ

జాతీయంగా ఇప్పటి వరకు 143 మైనింగ్ ప్రాజెక్ట్‌లను మూసివేసినట్టు కేంద్ర బొగ్గుశాఖ మంత్రి జీ కిషన్‌రెడ్డి ప్రకటించారు. మైనింగ్ పూర్తయిన అనంతరం డీకోల్ అయ్యాయని, ఈ మైన్స్ అన్నింటిలోనూ గనుల మూసివేత తర్వాత అభివృద్ధిచేయాలని నిర్ణయం తీసుకున్నట్టు తెలిపారు. హైదరాబాద్‌లో నిర్వహించిన వరల్డ్ మైనింగ్ కాంగ్రెస్ సదస్సులో ఆయన ప్రసంగించారు. రాబోయే మూడేండ్లల్లో మైన్‌క్లోజర్ యాక్టివిటీస్ చేపడతామని పేర్కొన్నారు. అరుదైన భూ మూలకాల ఉత్పత్తి రంగంలో ప్రవేశించేందుకు సింగరేణి సంస్థ నాన్ ఫెర్రస్ మెటీరియల్స్ టెక్నాలజీ డెవలప్‌మెంట్ సెంటర్(ఎన్‌ఎఫ్‌టీడీసీ)తో ఎంవోయూ కుదుర్చుకున్నది.



# మల్టీప్లెక్స్ సంస్థ పీవీఆర్ ఐనాక్స్ 75 కోట్ల పెట్టుబడి

మల్టీప్లెక్స్ సంస్థ పీవీఆర్ ఐనాక్స్ తాజాగా హైదరాబాద్‌లో మరో నాలుగు స్క్రీన్లతో సినిమా హాల్‌ను అందుబాటులోకి తీసుకొచ్చింది. ఈ సందర్భంగా కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ అజయ్ బిజ్లీ మాట్లాడుతూ తెలంగాణలో వ్యాపారాన్ని మరింత విస్తరించడానికి వచ్చే రెండు నుంచి మూడేండ్ల కాలంలో రూ.75 కోట్ల మేర పెట్టుబడి పెట్టబోతున్నట్టు, దీంతో మరో ఐదు మల్టీప్లెక్స్‌ల్లో 20 స్క్రీన్లు అందుబాటులోకి తీసుకురానున్నట్టు ప్రకటించారు. తద్వారా 400 మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయన్నారు.




# ఎల్ఐసీ మరో రెండు పాలసీలు విడుదల

దేశీయ బీమా దిగ్గజం లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసీ) మరో రెండు పాలసీలను ప్రవేశపెట్టింది. నవ్ జీవన్ శ్రీ, నవ్ జీవన్ శ్రీ సింగిల్ ప్రీమియం ప్లాన్లను శుక్రవారం విడుదల చేసింది. ఈ సందర్భంగా కంపెనీ సీఈవో, ఎండీ సత్‌పాల్ భానో మాట్లాడుతూ యువతను దృష్టిలో పెట్టుకొని ఈ రెండు పాలసీలను అందుబాటులోకి తీసుకొచ్చినట్టు, ముఖ్యంగా యువతరం వారి కలలు, లక్ష్యాలు, బాధ్యతలను నెరవేర్చుకోవాలనుకునే వారి అవసరాలను తీర్చడానికి, భద్రతను అందించడానికి ఈ పాలసీల ముఖ్య ఉద్దేశమన్నారు. సింగిల్ ప్రీమియం, నాన్‌లింక్డ్ ఇండివిజ్వర్ ప్లాన్లతో పొదుపుతోపాటు భద్రతను కూడా ఇవ్వనున్నది.

# భారతీయ స్టాక్ మార్కెట్లను ఏమార్చి

### వేల కోట్ల లాభాలు దండుకున్న జేన్ స్ట్రీట్ సంస్థ

దేశీయ స్టాక్ మార్కెట్లలో ఘరానా మోసం వెలుగుచూసింది. డెరివేటివ్స్ సెగ్మెంట్‌లో పొజీషన్లను తీసుకోవడం ద్వారా స్టాక్ ఇండీసెస్‌ను ఏమార్చి అమెరికాకు చెందిన జేన్ స్ట్రీట్ గ్రూప్ వేల కోట్ల రూపాయల లాభాలను అక్రమంగా చేజిక్కించుకున్నట్టు తేలింది. దీంతో క్యాపిటల్ మార్కెట్స్ రెగ్యులేటర్ సెబీ.. సెక్యూరిటీస్ మార్కెట్ల నుంచి జేన్ స్ట్రీట్ గ్రూప్‌ను నిషేధించింది. ఈ గ్రూప్‌లోని జేఎస్ఐ ఇన్వెస్ట్‌మెంట్స్, జేఎస్ఐ2 ఇన్వెస్ట్‌మెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్, జేన్ స్ట్రీట్ సింగపూర్ ప్రైవేట్ లిమిటెడ్, జేన్ స్ట్రీట్ ఆసియా ట్రేడిరగ్ సంస్థల పైనా ఆంక్షలు పెట్టింది. తదుపరి ఆదేశాలు ఇచ్చేదాకా సెక్యూరిటీ మార్కెట్ లావాదేవీల్లో పాల్గొనరాదన్నది. అంతేగాక చట్టవిరుద్ధంగా ఆర్జించిన రూ.4,843 కోట్లను చెల్లించాలంటూ జేన్ స్ట్రీట్‌ను సెబీ ఆదేశించింది. సెబీ చరిత్రలోనే ఈ స్థాయి మొత్తాన్ని జప్తు చేస్తుండటం ఇదే తొలిసారి.




**ఇదీ సంగతి.. :** నిఫ్టీ ఇండెక్స్ ఆప్షన్స్ సెగ్మెంట్లతోపాటు అధిక ద్రవ్య లావాదేవీలు జరిగే బ్యాంక్ నిఫ్టీ ద్వారా అక్రమంగా లాభాలను సొంతం చేసుకోవడానికి స్టాక్ మార్కెట్లలోని ఇండెక్స్ స్థాయిల్లో అవకతవకలకు పాల్పడుతున్నదన్న ఆరోపణల నేపథ్యంలో జేన్ స్ట్రీట్ గ్రూప్‌పై సెబీ దృష్టి పెట్టింది. ఈ క్రమంలో చేపట్టిన దర్యాప్తులో 2023 జనవరి నుంచి 2025 మే వరకు 21కిపైగా ఎక్స్‌పైరీ డేస్‌లో ఆప్షన్స్ మార్కెట్‌లో భారీగా తీసుకున్న పొజీషన్ల నుంచి లాభాలను అందుకోవడానికి, ఇండెక్స్ కదలికల్ని ప్రభావితం చేయడానికి క్యాష్, ఫ్యూచర్స్ మార్కెట్లలో పెద్ద ఎత్తున ట్రేడిరగ్‌లకు గ్రూప్ పాల్పడినట్టు తేలింది.

**వ్యూహాత్మకంగా.. :** జేన్ స్ట్రీట్ గ్రూప్ ప్రధానంగా రెండు వ్యూహాలను అమలుపర్చినట్టు సెబీ గుర్తించింది. ట్రేడిరగ్ ఉన్న రోజున ఉదయం బ్యాంక్ నిఫ్టీ స్టాక్స్, ఫ్యూచర్స్‌లో భారీగా కొనుగోళ్లకు దిగ డం, మధ్యాహ్నం అదే రీతిలో వాటిని అమ్మేయడం చేస్తూ సున్నితమైన క్లోజింగ్‌కు ప్రయత్నించేది. అయితే ఎక్స్‌పైరీ డే నాడు చివరి రెండు గంటల ట్రేడిరగ్ సమయంలో ఇండెక్స్ స్థాయిలను ప్రభావితం చేసేలా క్రయవిక్రయాలకు దిగేది. ఇలా దాదాపు రూ.4,843 కోట్ల లాభాలను జేన్ స్ట్రీట్ పొందినట్టు సెబీ తెలిపింది. అయితే జనవరి 2023 నుంచి మార్చి 2025 వరకు ఇండెక్స్ ఆప్షన్స్ ట్రేడిరగ్ నుంచి రూ.44,358 కోట్ల లాభాలను అందుకున్నట్టు సెబీ చెప్తున్నది. కానీ స్టాక్ ఫ్యూచర్స్‌లో రూ.7,208 కోట్లు, ఇండెక్స్ ఫ్యూచర్స్‌లో రూ.191 కోట్లు, క్యాష్‌మార్కెట్‌లో రూ.288 కోట్లు నష్టపోయిందని, దీంతో అక్రమ ట్రేడిరగ్ ద్వారా కంపెనీ మొత్తం నికర లాభాలు రూ. 36,671 కోట్లుగా ఉన్నట్టు వివరించింది.

**బ్రోకరేజీలకు దెబ్బ :** జేన్ స్ట్రీట్ అక్రమాల నేపథ్యంలో నువమా వెల్త్, ఏంజెల్ వన్ వంటి స్టాక్ బ్రోకింగ్ సంస్థల షేర్లతోపాటు ప్రధాన స్టాక్ ఎక్స్ఛేంజ్ బీఎస్ఈ, డిపాజిటరీ సీడీఎస్ఎల్ షేర్లు శుక్రవారం ట్రేడిరగ్‌లో భారీగా నష్టపోయాయి. సెబీ కొరడా ఝళిపిస్తే వీటన్నిటి వ్యాపారం ఏవిధంగా ప్రభావితమవుతుందోనన్న భయాల మధ్య ఇన్వెస్టర్లు ఈ షేర్ల అమ్మకాలకు దిగారని మార్కెట్ నిపుణులు విశ్లేషిస్తున్నారు. కాగా, నువమా వెల్త్ మేనేజ్‌మెంట్ షేర్ విలువ గరిష్ఠంగా 11.26 శాతం పడిపోయి బీఎస్ఈలో రూ.7,263.10 వద్ద ముగిసింది. అలాగే ఏంజెల్ వన్ షేర్ 5.94 శాతం, బీఎస్ఈ షేర్ 6.42 శాతం, సీడీఎస్ఎల్ షేర్ విలువ 2.29 శాతం మేర కోల్పోయాయి. 2000వ సంవత్సరంలో జేన్ స్ట్రీట్ గ్రూప్ ఎల్ఎల్‌సీ ఏర్పాటు.

ఆర్థిక సేవల పరిశ్రమలో ఇదో గ్లోబల్ ప్రొప్రైటరీ ట్రేడిరగ్ కంపెనీ. అమెరికా, యూరప్, ఆసియా దేశాల్లో దీనికి 5 కార్యాలయాలు. వీటిలో 2,600 మందికిపైగా ఉద్యోగులు. 45 దేశాల్లో ఈ సంస్థ ట్రేడిరగ్ కార్యకలాపాలను నిర్వర్తిస్తున్నది. గత ఏడాది ఏప్రిల్‌లోనే జేన్ స్ట్రీట్, దాని అనుబంధ సంస్థల అక్రమాలపై మీడియా కథనాలు. ఎక్స్‌పైరీ డే నాడు మార్కెట్ ముగిసే ముందు అనుమానిత ట్రేడిరగ్ కార్యకలాపాలకు జేన్ స్ట్రీట్ పాల్పడుతున్నట్టు గుర్తించిన సెబీ. ఫిబ్రవరిలో ఎన్ఎస్ఈ ద్వారా సెబీ హెచ్చరించినా ఆగని జేన్ స్ట్రీట్ అక్రమాలు.

# గడువులు పెడితే కుదరదు.. జాతి ప్రయోజనాలకే ప్రాధాన్యత

### అమెరికాతో ట్రేడ్ డీల్‌పై కేంద్ర వాణిజ్య మంత్రి గోయల్

గడువుల మీద ఏ వాణిజ్య ఒప్పందానికీ ఏ దేశంతోనూ భారత్ దిగబోదని కేంద్ర వాణిజ్య శాఖ మంత్రి పియూష్ గోయల్ స్పష్టం చేశారు. అమెరికాతోనూ ఇంతేనన్న ఆయన.. జాతి ప్రయోజనాలకే తాము అత్యంత ప్రాధాన్యతనిస్తామని చెప్పారు. అలాంటప్పుడే అగ్రరాజ్యంతోనైనా ప్రతిపాదిత ట్రేడ్ డీల్‌ను అంగీకరిస్తామని శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ మంత్రి పేర్కొన్నారు. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రతీకార సుంకాలకు ఇచ్చిన విరామం ఈ నెల 9తో ముగుస్తున్న క్రమంలో మంత్రి పైవిధంగా స్పందించారు. భారత ప్రయోజనాలకు తగ్గట్టుగా డీల్ ఉంటేనే అమెరికాకు తమ అంగీకారం తెలుపుతామని వెల్లడిరచారు. కాగా, వాణిజ్య శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ నేతృత్వంలో అమెరికాతో వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరిపేందుకు ఓ భారత బృందం ఏర్పాటైన విషయం తెలిసిందే. ఆటో రంగంలో 25 శాతం, ఉక్కుఅల్యూమినియం ఉత్పత్తులపై 50 శాతం సుంకాలను ఈ చర్చల్లో భారత్ ప్రస్తావనకు తెస్తున్నది. ఇతర దేశాలతోనూ.. అమెరికాతోపాటు యూరోపియన్ యూనియన్ (ఈయూ), న్యూజీలాండ్, ఒమన్, చిలీ, పెరు తదితర దేశాలతోనూ స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను (ఎఫ్‌టీఏ) కుదుర్చుకునేందుకు భారత్ ప్రయత్నిస్తున్నట్టు మంత్రి గోయల్ ఈ సందర్భంగా తెలిపారు. ప్రస్తుతం ఆయా దేశాలతో సంప్రదింపులు జరుగుతున్నాయ




న్నారు. అయితే ఇరువైపులా ప్రయోజనాలు ఉన్నప్పుడే ఎఫ్‌టీఏలు కుదురుతాయని గుర్తుచేశారు. ఇదిలావుంటే భారత్, నాలుగు ఐరోపా దేశాల కుటమి మధ్య ఎఫ్‌టీఏ.. రాబోయే రెండు నెలల్లో కుదిరే వీలుందని గోయల్ తెలిపారు.

# ఫినిక్స్ ట్రైటాన్‌లో అర్థ గ్లోబల్ రూ.700 కోట్ల పెట్టుబడులు

హైదరాబాద్‌లోని ఫినిక్స్ ట్రైటాన్ కమర్షియల్ రియల్టీ ప్రాజెక్ట్‌లో రూ.700 కోట్ల పెట్టుబడులు పెట్టినట్లు అర్థ గ్లోబల్ ఆపర్చునిటీస్ ఫండ్ వెల్లడిరచింది. ఫినిక్స్ ఈ నిధులను ప్రాజెక్ట్ పూర్తి చేయటానికి వినియోగించనుంది. గుజరాత్‌లోని గిఫ్ట్ సిటీ కేంద్రంగా పని చేస్తున్న రూ.5,000 కోట్ల కేటగిరీ 3 ఆల్టర్నేటివ్ ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ (ఏఐఎఫ్) అయిన అర్థ గ్లోబల్ దేశంలో పెట్టిన తొలి పెట్టుబడి ఇది. హైదరాబాద్‌లోని ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో 3.15 ఎకరాల విస్తీర్ణంలో నిర్మిస్తున్న 28 లక్షల చదరపు అడుగుల ఈ ప్రాజెక్టుకు నాలుగేళ్ల కాలపరిమితి గల నాన్ కన్వర్టిబుల్ డిబెంచర్ల (ఎన్‌సీడీ) రూపంలో ఈ నిధులు అందించింది. నేరుగా ప్రాజెక్టు అమ్మకాలతో అనుసంధానమైన వేరియబుల్ రిటర్న్ నమూనాలో ఈ పెట్టుబడి ఉంటుంది. దీనివల్ల డెవలపర్‌పై నగదుపరమైన ఒత్తిడులుండవు. ఇన్వెస్టర్లకు కూడా ఆకర్షణీయమైన రాబడి లభిస్తుందని అర్థ భారత్ ఇన్వెస్ట్‌మెంట్ మేనేజర్స్ మేనేజింగ్ పార్ట్‌నర్ సచిన్ సావ్రికర్ అన్నారు.






# రిలయన్స్ రిటైల్ గూటికి యూకే కంపెనీ

రిలయన్స్ ఇండస్ట్రీస్ (ఆర్ఐఎల్) రిటైల్ అనుబంధ విభాగమైన రిలయన్స్ రిటైల్ వెంచర్స్ లిమిటెడ్ (ఆర్ఆర్‌వీఎల్) మరో కొనుగోలు జరిపింది. యునైటెడ్ కింగ్‌డమ్ (యూకే)కు... చెందిన ఫేషియల్ ఫిట్‌నెస్, స్కిన్‌కేర్ బ్రాండ్ ఫేస్‌జిమ్‌లో మైనారిటీ వాటాను చేజిక్కించుకుంది. అయితే, ఈ ఒప్పందం విలువ మాత్రం వెల్లడిరచలేదు. ఈ భాగస్వామ్యంలో భాగంగా ఫేస్‌జిమ్ ఉత్పత్తులను భారత మార్కెట్లో ఆర్ఆర్‌వీఎల్ ప్రవేశపెట్టనుంది. ఎఫ్‌ఎంసీజీ వ్యాపారం కోసం కొత్త కంపెనీ ఏర్పాటు: ఆర్ఆర్‌వీఎల్ వ్యాపారాన్ని పునర్వ్యవస్థీకరిస్తోం ది. ఎఫ్‌ఎంసీజీ బ్రాండ్ల వ్యాపారాన్ని విభజించి 'న్యూ రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్' (న్యూ ఆర్‌సీపీఎల్) పేరిట కొత్త కంపెనీని ఏర్పాటు చేయనుంది. ఇందుకు ఎన్‌సీఎల్‌టీ అనుమతి కోరింది.



# తీవ్ర ఊగిసలాటల మధ్య లాభాల్లో దేశీయ స్టాక్ మార్కెట్లు

తీవ్ర ఊగిసలాటల మధ్య కొనసాగిన దేశీయ స్టాక్ మార్కెట్లు చివర్లో లాభాల్లోకి వచ్చాయి. బ్యాంకింగ్ రంగ సూచీలకు మదుపరుల నుంచి లభించిన మద్దతుకు తోడు అమెరికా సూచీల ర్యాలీ కూడా దన్నుగా నిలిచాయి. ఇంట్రాడేలో 500 పాయింట్ల వరకు లాభపడిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ వారాంతం ట్రేడిరగ్ ముగిసేసరికి 193.42 పాయింట్లు అందుకొని 83,432.89 వద్ద స్థిరపడిరది. మరో సూచీ నిఫ్టీ 55.70 పాయింట్లు అందుకొని 25,461 పాయింట్లకు చేరుకున్నది. అమెరికాభారత్‌ల మధ్య వాణిజ్య ఒప్పందం తుది గడువు దగ్గర పడుతుండటంతో తీవ్ర ఒత్తిడికి గురైన సూచీలకు అంతర్జాతీయ మార్కెట్ల నుంచి వచ్చిన సానుకూల అంశాలు మదుపరులను కొనుగోళ్ల వైపు నడిపించాయని రెలిగేర్ బ్రోకింగ్ లిమిటెడ్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అజిత్ మిశ్రా తెలిపారు. షేర్లలో బజాజ్ ఫైనాన్స్, ఇన్ఫోసిస్, హెచ్‌యూఎల్, ఐసీఐసీఐ బ్యాంక్, హెచ్‌సీఎల్ టెక్నాలజీ, అల్ట్రాటెక్ సిమెంట్, బజాజ్ ఫిన్‌సర్వ్, ఎస్బీఐ, టీసీఎస్, రిలయన్స్, యాక్సిస్ బ్యాంక్, లార్సెన్ అండ్ టుబ్రో షేర్లు లాభాల్లో ముగిశాయి. కానీ, ట్రెంట్, టాటా స్టీల్, టెక్ మహీంద్రా, మారుతి షేర్లు నష్టపోయాయి. రంగాలవారీగా చూస్తే ఆయిల్ అండ్ గ్యాస్ షేర్లు 1.26 శాతం లాభపడగా, ఎనర్జీ, రియల్టీ, ఐటీ, హెల్త్‌కేర్, ఐటీ, టెక్నాలజీ రంగ షేర్లకు మదుపరుల నుంచి మద్దతు లభించింది. మెటల్, టెలికం, వాహన, కన్జ్యూమర్ డ్యూరబుల్, కమోడిటీస్ రంగ షేర్లు పతనం చెందాయి.



# ఆపరేషన్ డ్రీమ్ థియేటర్

'సప్తసాగరాలు దాటి' వంటి హృద్యమైన ప్రేమకథా చిత్రంతో దర్శకుడిగా మంచి గుర్తింపును సంపాదించుకున్నారు హేమంత్ రావు. ఆయన రూపొందిస్తున్న తాజా చిత్రం '666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్'. డాలీ ధనుంజయ, శివరాజ్‌కుమార్ ప్రధాన పాత్రధారులు. జె. ఫిల్మ్స్ పతాకంపై వైశాక్ గౌడ నిర్మిస్తున్నారు. శుక్రవారం డాలీ ధనుంజయ్ న్యూలుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. 'పుష్ప' సిరీస్ చిత్రాలతో తెలుగు ప్రేక్షకులకు చేరువైన డాలీ ధనుంజయ్..'666 ఆపరేషన్ డ్రీమ్ థియేటర్'లో విభిన్నమైన పాత్రను పోషిస్తున్నారని, ఇన్నోవేటివ్ కాన్సెప్ట్‌తో యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ చిత్రాన్ని తెరకెక్కిస్తున్నామని మేకర్స్ తెలిపారు. కన్నడ, తెలుగు భాషల్లో ఈ చిత్రాన్ని ఏకకాలంలో విడుదల చేయబోతున్నారు.


# పవన్‌కల్యాణ్ 'హరిహర వీరమల్లు' వీర విహారం



పవన్‌కల్యాణ్ 'హరిహర వీరమల్లు' థియేట్రికల్ ట్రైలర్ గురువారం విడుదలైన విషయం తెలిసిందే. విడుదలైన క్షణం నుంచి అభిమానులు, ప్రేక్షకులు ఈ ట్రైలర్‌కు బ్రహ్మరథం పడుతున్నారని మేకర్స్ తెలిపారు. 24 గంటల్లోనే 48 మిలియన్లకు పైగా వ్యూస్ సాధించి, అత్యధిక వ్యూస్ సాధించిన తెలుగు ట్రైలర్‌గా 'హరిహర వీరమల్లు' ట్రైలర్ రికార్డును నెలకొల్పిందని, అన్ని భాషల్లో కలిపి దాదాపు 62 మిలియన్ల వ్యూస్ సాధించిందని శుక్రవారం ఓ ప్రకటన ద్వారా మేకర్స్ తెలియజేశారు. జ్యోతికృష్ణ దర్శకత్వ ప్రతిభ, ఎం.ఎం. కీరవాణి నేపథ్య సంగీతం, జ్ఞానశేఖర్, మనోజ్ పరమహంసల విజువల్స్, సాయిమాధవ్ బుర్రా శక్తివంతమైన సంభాషణలు, అన్నింటినీ మించి ట్రైలర్‌లో పవన్‌కల్యాణ్ అభినయం.. ఇవన్నీ ఆడియన్స్‌ని మంత్రముగ్ధుల్ని చేశాయని నిర్మాత ఎ.దయాకర్‌రావు అభిప్రాయపడ్డారు. రాజ కుటుంబీకురాలిగా నిధి అగర్వాల్, ఔరంగజేబుగా బాబీ డియోల్ స్క్రీన్ ప్రెజెన్స్ ట్రైలర్‌కు నిండుతనాన్ని తెచ్చాయని ఆయన పేర్కొన్నారు. ఈ నెల 24న పాన్‌ఇండియా స్థాయిలో విడుదల కానున్న ఈ చిత్రంలో అనుపమ్‌ఖేర్, సత్యరాజ్, జిషు సేన్‌గుప్తా, నాజర్, సునీల్, రఘుబాబు తదితరులు ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి సమర్పణ: ఎ.ఎం.రత్నం.

# నేనేమి చేసినా ఫుల్ ట్రెండిరగ్

వ్యాపారవేత్త, రాజకీయ నాయకుడు గాలి జనార్ధన రెడ్డి కుమారుడు కిరీటి రెడ్డి హీరోగా పరిచయమవుతున్న చిత్రం 'జూనియర్'. రాధాకృష్ణ దర్శకుడు. వారాహి చలన చిత్రం పతాకంపై రజనీ కొర్రపాటి నిర్మించారు. శ్రీలీల కథానాయిక. ఈ నెల 18న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో మ్యూజికల్ ప్రమోషన్స్ వేగాన్ని పెంచారు. శుక్రవారం 'వైరల్ వయ్యారి..' అనే గీతాన్ని విడుదల చేశారు. దేవిశ్రీప్రసాద్ స్వరపరచిన ఈ గీతాన్ని కల్యాణ్ చక్రవర్తి రచించారు. 'ఇన్‌స్టాగ్రామ్‌లో నా ఫాలోయింగ్ చూశావంటే మైండ్‌బ్లోయింగ్.. ఫాలోవర్స్ అందరికీ నేనే డార్లింగ్.. నేనేమి చేసినా ఫుల్ ట్రెండిరగ్..' అంటూ యూత్‌కు కనెక్ట్ అయ్యేలా సోషల్‌మీడియాలో వాడే లాంగ్వేజ్‌తో ట్రెండీగా ఈ పాట సాగింది. దేవిశ్రీప్రసాద్, హరిప్రియ ఆలపించారు. ఇందులో కిరీటి రెడ్డి, శ్రీలీల కెమిస్ట్రీ ఆకట్టుకునేలా ఉంది. జెనీలియా, రవిచంద్రన్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: సెంథిల్ కుమార్, సంగీతం: దేవిశ్రీప్రసాద్, రచనదర్శకత్వం: రాధాకృష్ణ.



# పెళ్లి చేసుకోవడం మిస్టేక్.. నయన్ ఏంటి అంత మాట అనేసింది

లేడీ సూపర్‌స్టార్ నయనతార ఇటీవల ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన ఓ స్టేట్మెంట్ నెట్టింట హల్‌చల్ చేస్తోంది. భర్త విఘ్నేశ్ శివన్‌పై కోపాన్ని చూపిస్తూ పెట్టినట్టు అనిపించిన ఆ పోస్ట్ కొద్ది సేపటికే డిలీట్ అయ్యింది. నయనతార, భర్త విఘ్నేశ్ శివన్‌లు ఇద్దరు ప్రస్తుతం తమ ఇద్దరి బిడ్డలతో మదర్, ఫాదర్ హుడ్‌లను ఆస్వాదిస్తున్నారు. మరోవైపు వరుస సినిమాలు చేస్తూనే బిజీగా గడుపుతున్నారు. తాజాగా నయనతార తెలుగులో చిరంజీవి, అనీల్ రావిపూడి కాంబినేషన్‌లో ఓ సినిమా చేస్తోంది. గతంలో ధనుష్‌తో ఓ వీడియో విషయంలో జరిగిన వ్యవహారం కాంట్రవర్సీగా మారి కొన్ని రోజులు వార్తల్లో ప్రధానంగా నిలిచింది. ఆ ఇష్యూ ఇప్పుడు కోర్టులో ఉండగా నయన్ మాత్రం ఇటీవల భర్త, పిల్లలతో కలిసి విదేశాల్లో హాలీడేస్ ఎంజాయ్ చూస్తూ ఆ ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకుంటూ నెట్టింట హడావుడి చేస్తోంది. రెండు రోజులుగా ఇండియాలో ఆలయాలు దర్శించుకుంటూ భక్తి పారవశ్యంలో ఉంది. ఇటీవలే మూడవ వివాహ వార్షికోత్సవం కూడా పూర్తి చేసుకున్నారు. అయితే.. ఇది ఇలాఉండగానే తాజాగా నయనతార విషయంలో ఓ న్యూస్ ఇప్పుడు టోటల్ ఇండియాలో హాట్ టాపిక్ అయింది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఓ స్టోరీ పోస్ట్ ఈ జంట మధ్య విభేదాలపై ఊహాగానాలకు తావిస్తోంది. తాజాగా నయనతార తన ఇన్ స్టా అకౌంట్‌లో తెలివి తక్కువ వారిని పెళ్లి చేసుకోవడం మన తప్పు.. వారు చేసే పనులకు మనం బాధ్యత వహించాల్సిన అవసరం లేదు.మగ వాళ్లు ఎప్పుడు నేర్చుకోలేరు. ప్రేమించి.. పెళ్లి చేసుకున్న తర్వాత తన బాధ్యతను సరిగ్గా నిర్వహహించడం లేదని.. ఇక నా వల్ల కాదు దయచేసి వదిలేయండి... అనే అనే అర్థం వచ్చే మాటలతో ఓ పోస్టు పెట్టి కాసేపటికి డిలీట్ చేసింది. దీంతో ఒక్కసారిగా ఈ పోస్టు వైరల్ అయింది. అయితే.. ఈ స్టేట్మెంట్‌ను నయనతార స్వయంగా పోస్ట్ చేశారని కొంతమంది అంటుండగా మరి కొంతమంది మాత్రం ఫేక్ అంటూ కొట్టి పడేస్తున్నారు. మరెవరినైనా ఉద్దేశించి ఈ వ్యాఖ్యలు చేశారా అనేది తెలియాల్సి ఉంది. కాగా ఈ వార్తలపై నయనతార గానీ, విఘ్నేష్ గానీ ఇప్పటివరకు స్పందించి ఎలాంటి ప్రకటన చేయలేదు. వీరిద్దరిలో ఎవరైనా అధికారికంగా ప్రకటిస్తే గానీ ఈ వార్తలపై స్పష్టత వచ్చే అవకాశం లేదు. అప్పటివరకు ఇలాంటి అనేక వార్తలు మరిన్ని వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఇదిలా ఉంటే ఈ పోస్టు పెట్టి డిలీట్ చేసిన రోజే నయన్ దంపతులు ఇరువురు కలిసి మురుగన్ టెంపుల్‌ను సందర్శించడం గమనార్హం.

# త్రివిక్రమ్ కథ అదేనా?




దాంతో ఈ స్క్రిప్ట్ తీసుకెళ్లి ఎన్టీఆర్ ముందుంచారు త్రివిక్రమ్. ఇప్పటివరకూ టాలీవుడ్‌లో కుమారస్వామి జీవితం ఆధారంగా సినిమా రాలేదు. పైగా కుమారస్వామి చరిత్రలో త్రివిక్రమ్ తీసుకున్న అంశం చాలా గొప్పది. అందుకే ఈ సినిమా చేసేందుకు తారక్ పచ్చజెండా ఊపేశారు. ఎన్టీఆర్ నటించిన 'వార్2' వచ్చే నెల 14న విడుదల కానుంది. ప్రస్తుతం ఆయన 'డ్రాగన్'(వర్కింగ్ టైటిల్) సినిమా చేస్తున్నారు. ఆ సినిమా పూర్తయ్యాక త్రివిక్రమ్ పౌరాణిక చిత్రం షూటింగ్‌లోకి ఎంట్రీ ఇస్తారు తారక్. ఈ లోపు కుమారస్వామి చరిత్రపై అవగాహన పెంచుకునే పనిలో ఉన్నారు ఎన్టీఆర్. రీసెంట్‌గా ఎయిర్‌పోర్ట్‌లో ఆయన 'మురుగన్' అనే పుస్తకంతో కనిపించిన విషయం తెలిసిందే. కార్తికేయ పురాణానికి సంబంధించిన పుస్తకమది. ఆ పుస్తకంలోనే త్రివిక్రమ్ ఎంచుకున్న కథ కూడా ఉన్నదని సమాచారం. అందుతున్న సమాచారం ప్రకారం తారకాసురుడు అనే బ్రహ్మరాక్షసుడ్ని కుమారస్వామి అంతమొందించే చరిత్రే ఈ సినిమా కథ అని తెలుస్తున్నది. తారకాసుర సంహారం అయ్యాకే కుమారస్వామిని దేవతల సైన్యాధిపతిని చేస్తాడు శివుడు. అదే కథతో త్వరలో త్రివిక్రమ్, తారక్ రానున్నట్టు సమాచారం. ఇది పూర్తి పౌరాణిక చిత్రమని ఇదివరకే చిత్ర నిర్మాత సూర్యదేవర నాగవంశీ మీడియాకు తెలియజేశారు. ఈ సినిమాకు చెందిన మరిన్ని వివరాలు తెలియాల్సివుంది.



# ఆ సినిమా నాకెంతో ప్రత్యేకం : ప్రియాంక చోప్రా

**హాలీవుడ్‌లో సెటిల్ అయిన ప్రియాంక చోప్రా.. భారతీయ సినిమాలు అరాకొరా మాత్రమే చేస్తున్నది. ఎస్.ఎస్.రాజమౌళి, మహేష్‌బాబు కాంబినేషన్‌లో రూపొందుతున్న '%యూవీదీ%29', హృతిక్‌రోషన్ దర్శకత్వంలో రూపొందనున్న 'క్రిష్ 4'.. ప్రస్తుతం ఆమె చేతిలో ఉన్న ఇండియన్ మూవీస్ ఈ రెండే. ముఖ్యంగా రాజమౌళి సినిమాలో నటిస్తుండటంతో ఆమెకు సంబంధించిన ఏ వార్త అయినా సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అయిపోతున్నది. రీసెంట్‌గా ఓ ఆంగ్ల పత్రికకు ఆమె ఇచ్చిన ఇంటర్వ్యూని మహేష్ అభిమానులు తెగ షేర్ చేస్తున్నారు. తాను ఓ ప్రస్టేజియస్ ఇండియన్ మూవీలో నటిస్తున్నట్లు, ఆ ప్రాజెక్ట్ కోసం తానెంతో ఎదురుచూస్తున్నట్టు ఆమె ఈ ఇంటర్వ్యూలో తెలిపారు. 'నేను ఇండియాను, హిందీ సినిమాలను మిస్ అవుతున్నాను. ఈ ఏడాది ఒక భారతీయ సినిమాకు సైన్ చేశాను. ఆ సినిమా నాకెంతో ప్రత్యేకం.' అని ఆ ఇంటర్వ్యూలో పేర్కొన్నారు ప్రియాంక. మణిరత్నం 'బొంబాయి' సినిమాను ఆమె గుర్తుచేసుకుంటూ 'నేను సినీనటినే కానీ, సినిమాలు చూస్తూ పెరిగిన నటిని కాదు. జీవితంలో చాలా తక్కువ సినిమాలు చూశా. మా నాన్నకు సంగీతం అంటే ఇష్టం. అందుకే ఇంట్లో ఎప్పుడూ ఏదోఒక సంగీతం వినిపిస్తూవుండేది. నాకు 13ఏండ్ల వయసులో ముంబయ్‌లోని ఓ థియేటర్‌లో మణిరత్నం 'బొంబాయి' సినిమా చూశాను. ఊహ తెలిశాక నేను చూసిన తొలి సినిమా అదే. ఆ అనుభవం జీవితంలో మరిచిపోలేను. ఇప్పటికీ 'బొంబాయి' సినిమా చూస్తే ఏదో తెలీని ఫీలింగ్.' అంటూ చెప్పుకొచ్చింది ప్రియాంక.**



తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
ఎడిటర్: బొల్లెపాక రాజేష్
తెలుగు దిన పత్రిక




# క్లాసిక్ విజేతగా నీరజ్ చోప్రా మెరిశాడు

భారత్‌లో నిర్వహించిన తొలి అంతర్జాతీయ జావెలిన్ త్రో ఈవెంట్... 'నీరజ్ చోప్రా క్లాసిక్'లో భారత స్టార్ నీరజ్ చోప్రా విజేతగా నిలిచాడు. ప్రపంచ అథ్లెటిక్స్ సమాఖ్య 'ఎ'కేటగిరీ గుర్తింపునిచ్చిన ఈ టోర్నీలో శనివారం నీరజ్ జావెలిన్‌ను 86.18 మీటర్ల దూరం విసిరి అగ్రస్థానం దక్కించుకున్నాడు. ఇటీవల పారిస్ డైమండ్ లీగ్, ఓస్ట్రావా గోల్డెన్ స్పైక్ టోర్నీల్లో టైటిల్స్ నెగ్గిన 27 ఏళ్ల నీరజ్ చోప్రాకు ఇది 'హ్యాట్రిక్'టైటిల్ కావడం విశేషం. 2020 టోక్యో ఒలింపిక్స్‌లో పసిడి, 2024 పారిస్ ఒలింపిక్స్‌లో రజతం నెగ్గిన నీరజ్...సొంతగడ్డపై అంచనాలను అందుకుంటూ అదరగొట్టాడు.

ప్రపంచ మాజీ చాంపియన్ జూలియన్ యెగో (84.51 మీటర్లు; కెన్యా), రమేశ్ పతిరగే (84.34 మీటర్లు; శ్రీలంక) వరుసగా రెండో, మూడో స్థానాల్లో నిలిచారు. భారత అథ్లెటిక్స్ సమాఖ్య, ప్రపంచ అథ్లెటిక్స్ సమాఖ్య, జేఎస్‌డబ్ల్యూ స్పోర్ట్స్ సంయుక్త ఆధ్వర్యంలో నీరజ్ చోప్రా పర్యవేక్షణలో జరిగిన ఈ ఈవెంట్ విజయవంతం కాగా... విజేతలకు కర్ణాటక ముఖ్యమంత్రి సిద్దరామయ్య బహుమతులు అందజేశారు. తొలి ప్రయత్నంలో ఫౌల్ చేసిన నీరజ్... రెండో త్రోలో జావెలిన్‌ను 82.99 మీటర్ల దూరం విసిరాడు.

ఇక మూడో ప్రయత్నంలో ఈటెను 86.18 మీటర్ల దూరం విసిరి అత్యుత్తమ ప్రదర్శన నమోదు చేసిన నీరజ్ విజయనాదం చేశాడు. ఆ తర్వాత నాలుగో ప్రయత్నంలో మరోసారి ఫౌల్ చేసిన నీరజ్.. ఐదో ప్రయత్నంలో 84.07 మీటర్లు, ఆరో త్రోలో 82.22 మీటర్ల దూరం నమోదు చేసుకున్నాడు. మిగిలిన అథ్లెట్లెవరూ నీరజ్ దరిదాపుల్లోకి చేరుకోలేకపోవ డంతో భారత స్టార్ విజేతగా నిలిచాడు.

# ఇంగ్లండ్‌పై 336 పరుగుల తేడాతో విజయం

టీమిండియా విజయ లాంఛనాన్ని ముగించింది. చివరి రోజు ఆదివారం ఇంగ్లండ్ డ్రా కోసం ప్రయత్నిస్తుందనుకున్నా.. భారత బౌలర్లు వారి ఆటలు సాగనీయలేదు. తొలి ఇన్నింగ్స్‌లో సిరాజ్ సత్తా చాటితే, రెండో ఇన్నింగ్స్‌లో పేసర్ ఆకాశ్‌దీప్ (6/99) స్టోక్స్ సేన భరతం పట్టాడు. దీంతో ఇంగ్లండ్‌పై 336 పరుగుల భారీ తేడాతో ఘనవిజయం సాధించింది. ఐదు టెస్టుల సిరీస్‌లో 11తో సమంగా నిలిచింది. ఎడ్జ్‌బాస్టన్‌లో 58 ఏళ్ల తర్వాత భారత్‌కిదే తొలి విజయం కావడం విశేషం. 1967 నుంచి ఇప్పటిదాకా ఆడిన ఎనిమిది టెస్టుల్లో ఏడింటిలో ఓడిన భారత్, ఓ మ్యాచ్‌ను డ్రాగా చేసుకుంది. ఇక.. 608 పరుగుల ఛేదనలో ఆతిథ్య ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌లో 271 పరుగులకే కుప్పకూలింది. జేమీ స్మిత్ (88), బ్రైడన్ కార్స్ (38), సారథి బెన్ స్టోక్స్ (33) రాణించారు. మ్యాచ్ మొత్తమ్మీద పేసర్ ఆకాశ్‌కు పది వికెట్లు దక్కాయి. కెప్టెన్‌గా తొలి విజయం అందుకున్న శుభ్‌మన్ 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'గా నిలిచాడు.

ఆరంభంలోనే రెండు వికెట్లు: చివరి రోజు ఆటకు ముందు వర్షం కురవగా, తొలి సెషన్‌కు గంటా 40 నిమిషాలపాటు అంతరాయం కలిగింది. ఈ కారణంగా మూడు సెషన్లను 80 ఓవర్లకు కుదించారు. ఇక 608 పరుగుల అసాధ్య ఛేదన కోసం 72/3 ఓవర్‌నైట్ స్కోరుతో ఇంగ్లండ్ రెండో ఇన్నింగ్స్‌ను ఆరంభించింది. అయితే ఆకాశ్ చక్కటి సీమ్‌తో వీరిని కుదురుకోనీయలేదు. సెషన్ నాలుగో ఓవర్‌లోనే పోప్ (24)ను బౌల్డ్ చేశాడు. తన తర్వాతి ఓవర్‌లో నే బ్రూక్ (23)ను ఎల్బీ చేయడంతో ఇంగ్లండ్







83/5 స్కోరుతో కష్టాల్లో పడింది. ఈ ఊపులో వికెట్ల పతనం సాగుతుందనిపించినా.. స్టోక్స్‌స్మిత్ జోడీ నిలువరించింది. స్పిన్నర్ జడేజా మాత్రం వీరిని ఇబ్బందిపెట్టాడు. కానీ సిరాజ్ ఓవర్లలో మాత్రం స్టోక్స్ బౌండరీలు రాబట్టాడు. లంచ్ బ్రేక్‌కు మరో రెండు నిమిషాలు ఉండగా బంతి తీసుకున్న జడేజా 100 సెకన్లలోనే ఆ ఓవర్‌ను ముగించాడు. దీంతో మరో ఓవర్‌కు సమయం మిగిలింది. ఈ ఓవర్‌ను స్పిన్నర్ సుందర్ వేసి స్టోక్స్ వికెట్ తీయడంతో ఇంగ్లండ్‌కు గట్టి ఝలక్ తగిలింది. అలాగే ఆరో వికెట్‌కు 70 పరుగుల భాగస్వామ్యం ముగిసింది.

కూల్చారు..: విజయానికి కేవలం నాలుగు వికెట్ల దూరంలో భారత్ రెండో సెషన్‌ను ఆరంభించింది. అయితే వోక్స్ (7) డిఫెన్స్‌కు పరిమితం కాగా స్మిత్ ఎదురుదాడికి దిగాడు. సుందర్ ఓవర్‌లో అతడు 6,4,6తో 17 రన్స్ రాబట్టాడు. అటు వోక్స్‌ను ప్రసిద్ధ్ అవుట్ చేసి ఇంగ్లండ్‌పై ఒత్తిడి పెంచాడు. కాసేపటికే ఆకాశ్ ఓవర్‌లో స్మిత్ వరుసగా రెండు సిక్సర్లు బాదాడు. అయితే అదే ఓవర్‌లో స్లో బాల్‌కు స్మిత్ ఆడిన పుల్ షాట్ సుందర్ చేతుల్లో పడింది. దీంతో ఆకాశ్ తొలిసారి ఐదు వికెట్ల ఫీట్ సాధించాడు. అటు జడేజా ఓవర్‌లో కార్స్ ఇచ్చిన క్యాచ్‌ను స్లిప్‌లో ఉన్న రాహుల్ వదిలేశాడు. కానీ టంగ్ (2) క్యాచ్‌ను షార్ట్ మిడ్ వికెట్‌లో సిరాజ్ తన కుడి వైపునకు డైవ్ చేస్తూ ఒంటి చేత్తో అందుకున్నాడు. ఇక చివరి వికెట్‌ను త్వరగా తీద్దామనుకున్న భారత్‌ను కార్స్‌బషీర్ కాసేపు విసిగించారు. పైగా బషీర్ (12 నాటౌట్) ఓ సిక్స్ బాదగా.. ఆకాశ్ ఓవర్‌లో కార్స్ మూడు ఫోర్లు సాధించాడు. చివరకు పదో వికెట్‌కు 25 పరుగుల భాగస్వామ్యం అందించాక కార్స్‌ను ఆకాశ్ అవుట్ చేయడంతో భారత్ అద్భుత విజయం దక్కించుకుంది.

# డిఫెండింగ్ చాంప్ క్రెజికోవా అవుట్

ఈ వింబుల్డన్ గ్రాండ్‌స్లామ్ టెన్నిస్ టోర్నీలో సీడెడ్ స్టార్ల పరాజయాల పరంపర కొనసాగుతోంది. మహిళల సింగిల్స్‌లో డిఫెండింగ్ చాంపియన్, 17వ సీడ్ బార్బర క్రెజికొవా (చెక్ రిపబ్లిక్)కు మూడో రౌండ్లోనే చుక్కెదురైంది. ఆమెతో పాటు 11వ సీడ్ రిబాకినా (కజకిస్తాన్), 16వ సీడ్ కసట్కినా (ఆస్ట్రేలియా), లోకల్ స్టార్ ఎమ్మా రాడుకాను (బ్రిటన్)ల ఆట కూడా ముగిసింది. టాప్‌సీడ్ సబలెంక, ఎనిమిదో సీడ్ స్వియాటెక్, ఏడో సీడ్ అంద్రీవా ప్రిక్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించారు. పురుషుల సింగిల్స్‌లో ప్రపంచ నంబర్‌వన్ యానిక్ సినెర్ సునాయాస విజయంతో ప్రిక్వార్టర్స్ చేరాడు. 11వ సీడ్ డిమినార్, 19వ సీడ్ దిమిత్రోవ్‌లు కూడా ప్రిక్వార్టర్ ఫైనల్లోకి దూసుకెళ్లారు.

మూడు గ్రాండ్‌స్లామ్ టైటిళ్ల చాంపియన్, టాప్ సీడ్ సినెర్ (ఇటలీ) 6-1, 6-3, 6-1తో స్పెయిన్‌కు చెందిన మార్టినెజ్‌పై వరుస సెట్లలో గెలుపొందాడు. డిమినార్ (ఆస్ట్రేలియా) 6-4, 7-6 (7/5), 6-3తో హోల్‌మ్‌గ్రెన్ (డెన్మార్క్)పై, దిమిత్రోవ్ (బల్గేరియా) 6-3, 6-4, 7-6 (7/0)తో సెబాస్టియన్ అఫ్‌నెర్ (ఆస్ట్రియా)పై, మారిన్ సిలిచ్ (క్రొయేషియా) 6-3, 3-6, 6-2, 6-4 జేమే మునర్ (స్పెయిన్)పై విజయం సాధించారు. 25వ గ్రాండ్‌స్లామ్ టైటిల్ లక్ష్యంతో బరిలోకి దిగిన సెర్బియన్ దిగ్గజం నొవాక్ జొకోవిచ్ సునాయాస విజయంతో ప్రిక్వార్టర్స్ చేరాడు. ఆరో సీడ్ జొకో 6-3, 6-0, 6-4తో కెక్మనోవిచ్ (సెర్బియా)పై విజయం సాధించాడు.

**క్రెజికొవా మూడో రౌండ్లోనే...**

చెక్ రిపబ్లిక్ స్టార్, 17వ సీడ్ క్రెజికొవా టైటిల్ నిలబెట్టుకునే పోరాటానికి పదో సీడ్ ఎమ్మా నవారో (అమెరికా) చెక్‌పెట్టింది. మూడో రౌండ్లో నవారో 2-6, 6-3, 6-4తో క్రెజికొవాను ఓడించింది. 2021 ఫ్రెంచ్ ఓపెన్ చాంపియన్ క్రెజికొవాకు ఈ ఏడాది కలిసిరావడం లేదు. ఈ సీజన్ ఆరంభ గ్రాండ్‌స్లామ్ ఆస్ట్రేలియా ఓపెన్‌కు గైర్హాజరైన ఆమె ఫ్రెంచ్ ఓపెన్‌లో రెండో రౌండ్లోనే వెనుదిరిగింది. ఇప్పుడు ఇక్కడా పేలవ ప్రదర్శనతోనే టోర్నీ నుంచి నిష్క్రమించింది. ఏనాడు వింబుల్డన్‌లో తొలిరౌండ్ అడ్డంకిని దాటలేకపోయిన క్లారా టౌసన్ (డెన్మార్క్) ఈ సారి ప్రిక్వార్టర్స్ చేరింది. ఆమె 7-6 (8/6), 6-3తో వింబుల్డన్ (2022) మాజీ చాంపియన్, ఆస్ట్రేలియా ఓపెన్ (2023) మాజీ రన్నరప్ ఎలీనా రిబాకినా (కజకిస్తాన్)ను కంగుతినిపించింది. దీంతో గతేడాది సెమీఫైనలిస్ట్ అయిన రిబాకినా ఆట ఈ సీజన్‌లో మూడో రౌండ్‌తోనే ముగిసింది.



ఈ ఏడాది ఆస్ట్రేలియా, ఫ్రెంచ్ ఓపెన్‌లలో ప్రిక్వార్టర్స్ చేరిన రిబాకినా... ఆల్ ఇంగ్లండ్ చాంపియన్‌షిప్‌లో నిరాశపరిచింది. ఓవరాల్‌గా వింబుల్డన్‌లోనే ఆమెకిది పేలవ ప్రదర్శన. ఇక్కడ 2021 నుంచి ఆడుతున్న ఆమె ఆ ఏడాది ప్రిక్వార్టర్స్ చేరింది. మరుసటి ఏడాది విజేతగా నిలిచింది. 2023, 2024లలో క్వార్టర్స్, సెమీస్ వరకు పోరాడింది.

**స్వియాటెక్, అంద్రీవా అలవోకగా...**

మహిళల సింగిల్స్‌లో ఎనిమిదో సీడ్ ఇగా స్వియాటెక్ (పోలండ్), అంద్రీవా (రష్యా) సునాయాస విజయాలతో ప్రిక్వార్టర్స్ చేరారు. ఐదు గ్రాండ్‌స్లామ్ టైటిళ్ల చాంపియన్ స్వియాటెక్ 6-2, 6-3తో కొలిన్స్ (అమెరికా)పై విజయం సాధించగా, ఏడో సీడ్ మిర్ర అంద్రీవా (రష్యా) కూడా 6-1, 6-3తో హెయిలీ బాప్టిస్ట్ (అమెరికా)పై వరుస సెట్లలో నెగ్గింది. ఈ సీజన్ ఆస్ట్రేలియా, ఫ్రెంచ్ ఓపెన్‌ల రన్నరప్ ప్రపంచ నంబర్‌వన్ సబలెంక (బెలారస్) 7-6 (8/6), 6-4తో రాడుకానుపై గెలుపొందింది.

**భారత జోడీలకు నిరాశ**

పురుషుల డబుల్స్‌లో భారత ఆటగాళ్లకు మిశ్రమ ఫలితాలు ఎదురయ్యాయి. యూకీ బాంబ్రీ తన అమెరికా భాగస్వామితో కలిసి మూడో రౌండ్లోకి దూసుకెళ్లగా, రిత్విక్ బొల్లిపల్లి, శ్రీరామ్ బాలాజీ జోడీలకు రెండోరౌండ్లో చుక్కెదురైంది. యూకీ బాంబ్రీ-రాబర్ట్ గాలోవే (అమెరికా) ద్వయం 6-3, 7-6 (8/6)తో నునొ బోర్జెస్ (పోర్చుగల్)-మార్కస్ గిరోన్ (అమెరికా) జంటపై గెలిచింది. రిత్విక్-నికోలస్ బారియెంటోస్ (కొలంబియా) జోడీ 4-6, 6-7 (7/9)తో ఆరో సీడ్ జో సలిస్‌బురి-నియోల్ స్కుప్‌స్కీ (బ్రిటన్) జంట చేతిలో ఓటమి పాలైంది. శ్రీరామ్ బాలాజీ-మిగెల్ రెయిస్ (మెక్సికో) ద్వయం 4-6, 4-6తో నాలుగో సీడ్ మార్సెల్ గ్రెనొల్లర్స్ (స్పెయిన్)-హొరాసియో జులియోస్ (అర్జెంటీనా) జోడీ చేతిలో పరాజయం చవిచూసింది.

# శ్రీలంకకు షాకిచ్చిన బంగ్లాదేశ్..

కొలంబో వేదికగా శ్రీలంకతో జరిగిన రెండో వన్డేలో 16 పరుగుల తేడాతో బంగ్లాదేశ్ విజయం సాధించింది. దీంతో మూడు వన్డేల సిరీస్‌ను 11తో బంగ్లాదేశ్ సమం చేసింది. ఈ మ్యాచ్‌లో మొదట బ్యాటింగ్ చేసిన బంగ్లాదేశ్ 45.5 ఓవర్లలో 248 పరుగులకు ఆలౌటైంది.

పర్వేజ్ హుసేన్ (69 బంతుల్లో 67; 6 ఫోర్లు, 3 సిక్స్‌లు), తౌహీద్ హృదయ్ (69 బంతుల్లో 51; 2 ఫోర్లు) అర్ధ సెంచరీలు చేయగా...తన్జీమ్ హసన్ (21 బంతుల్లో 33 నాటౌట్; 2 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాణించాడు. లంక బౌలర్లలో అసిత ఫెర్నాండో 4, వనిందు హసరంగ 3 వికెట్లు పడగొట్టారు.

తిప్పేసిన తన్వీర్..

అనంతరం లక్ష్య ఛేధనలో శ్రీలంక 48.5 ఓవర్లలో 232 పరుగులకు ఆలౌటైంది. బంగ్లా స్పిన్నర్ తన్వీర్ ఇస్లాం (5/39) ఐదు వికెట్లు పడగొట్టి లంకేయుల పతనాన్ని శాసించాడు. అతడితో పాటు తన్జీమ్ హసన్ రెండు.. షమీమ్, మెహది




హసన్, ముస్తఫిజుర్ రెహ్మాన్ తలా వికెట్ సాధించారు.

జనిత్ లియనాగే (85 బంతుల్లో 78; 7 ఫోర్లు, 2 సిక్స్‌లు), కుశాల్ మెండిస్ (31 బంతుల్లో 56; 9 ఫోర్లు, 1 సిక్స్), కమిందు మెండిస్ (51 బంతుల్లో 33; 2 ఫోర్లు) రాణించినా...జట్టును గెలిపించడంలో విఫలమయ్యారు. సిరీస్ ఫలితాన్ని తేల్చే చివరి వన్డే మంగళవారం పల్లెకెలెలో జరుగుతుంది.



# ఫైనల్‌కు మరో ఐదుగురు బాక్సర్లు

వరల్డ్ బాక్సింగ్ కప్‌లో భారత బాక్సర్లు పతక జోరు కనబరుస్తున్నారు. వేర్వేరు విభాగాల్లో ఫైనల్ చేరడం ద్వారా మన బాక్సర్లు ఇప్పటి వరకు ఆరు స్వర్ణ పతకాల కోసం పోటీపడనున్నారు. శనివారం జరిగిన మహిళల 48కిలోల సెమీఫైనల్ బౌట్‌లో మీనాక్షి 50 తేడాతో నుర్సులెన్ యాల్గెటెకిన్(టర్కీ)పై అద్భుత విజయం సాధించింది. 54కిలోల సెమీస్ బౌట్‌లో సాక్షి.. ఫెరుజా కజాకోవా(ఉజ్బెకిస్థాన్)పై అలవోకగా గెలిచింది.

80కిలోల సెమీస్ పోరులో ఒలింపియన్ పూజారాణి 32తో ఎలిఫ్ గునెరి(టర్కీ)ని ఓడించింది. దీంతో నలుగురు మహిళా బాక్సర్లు ఫైనల్ చేరినట్లయ్యింది. మరోవైపు పురుషుల 70కిలోల సెమీస్‌లో హితేశ్ గులియా..మకాన్ త్రారోర్(ఫ్రాన్స్)ను చిత్తుగా ఓడించాడు. 85కిలోల సెమీస్ పోరులో జుగ్ను 50తో టీగాన్ స్కాట్ (ఇంగ్లండ్)పై గెలిచి ఫైనల్లోకి ప్రవేశించాడు.

# కెనడా ఓపెన్‌లో శ్రీకాంత్ జోరు..

కెనడా ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత స్టార్ ఆటగాడు, తెలుగు తేజం కిదాంబి శ్రీకాంత్ అదరగొడుతున్నాడు. మెన్స్ సింగిల్స్‌లో సెమీస్‌కు దూసుకెళ్లాడు. శనివారం జరిగిన క్వార్టర్ ఫైనల్‌లో అతను వరల్డ్ నం.6 చౌ టియెన్ చెన్‌కు షాకిచ్చాడు. స్పష్టమైన ఆధిపత్యం ప్రదర్శించిన శ్రీకాంత్ 2118, 219 తేడాతో విజయం సాధించాడు. 43 నిమిషాలపాటు సాగిన మ్యాచ్‌లో రెండు గేముల్లోనే సొంతం చేసుకున్నాడు. తొలి గేముల్లో కాస్త శ్రమించినా.. రెండో గేములో మాత్రం పూర్తి హవా శ్రీకాంత్‌దే. ఈ ఏడాది మేలో మలేసియా మాస్టర్స్‌లో రన్నరప్‌గా నిలిచిన శ్రీకాంత్ మరో ఫైనల్ దిశగా సాగుతున్నాడు. సెమీస్‌లో అతను జపాన్ షట్లర్ కెంటో నిషిమోటోతో తలపడనున్నాడు. మరోవైపు, భారత యువ షట్లర్ శంకర్ సుబ్రమణియన్ సంచలన పోరాటం ముగిసింది. క్వార్టర్ ఫైనల్‌లో అతను పరాజయం పాలయ్యాడు. జపాన్ ప్లేయర్ నిషిమోటో చేతిలో 2115, 521, 217 తేడాతో పోరాడి ఓడాడు.

# త్వరలో డబుల్ సెంచరీ చేస్తా : వైభవ్ సూర్యవంశీ

అతి త్వరలోనే డబుల్ సెంచరీ చేస్తానంటూ 14 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ కీలక ప్రకటన చేశారు. ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2025 టోర్నమెంట్ నేపథ్యంలో వైభవ్ సూర్యవంశీ పాపులర్ అయిన సంగతి తెలిసిందే. ఆ టోర్నమెంట్లో ఫాస్టెస్ట్ సెంచరీ చేసి రికార్డు సృష్టించాడు. ఇక తాజాగా మరో సెంచరీ కూడా చేసి.. వార్తల్లో నిలిచాడు 14 ఏళ్ల వైభవ్ సూర్య వంశీ.

అండర్ 19 జట్టు తరపున ఇంగ్లాండ్ జట్టుపై 78 బంతుల్లోనే 143 పరుగులు చేసి టీమిండియా విజయంలో కీలక పాత్ర పోషించాడు వైభవ్ సూర్యవంశీ. అయితే ఈ మ్యాచ్ తర్వాత... వైభవ్ సూర్య వంశీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తన నెక్స్ట్ టార్గెట్ డబుల్ సెంచరీ అంటూ ఈ యంగ్ ప్లేయర్ కీలక ప్రకటన చేశారు. వన్డేలో... డబుల్ సెంచరీ చేసి తీరుతానని చెబుతున్నాడు.



Printed,Published and Owned by RAJESH BOLLEPAKA,Printed at Amulya Publications and Printers Graphics,H.No:2-19/1,Thatikayala,Dharmasagar,Hanmakonda,506151 and Published at H.No:2-19/1,Thatikayala,Dharmasagar, Hanmakonda,506151.Editor:BOLLEPAKA RAJESH.RNI:TELTEL/2023/88710.Contact:9493669669.Email:telanganamuchatlu.in@gmail.com.Website:www.telanganamuchatlu.in